
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 114 | ది. 5-8-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 114 | Date : 5-8-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# డబుల్ ఇంజిన్ సర్కార్... ట్రిపుల్ రీజియన్ ప్రణాళిక

- శ్రమకోర్చి వ్యవస్థలను గాడిన పెడుతున్నాం
- సంక్షేమం- అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తున్నాం
- కేంద్రం అండ లేకుంటే కోలుకోవడం కష్టమయ్యేది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలూ తెలుసుకోవాలి
- జీవితంలో ఎన్నడూ లేనంతగా గత రెండేళ్లలో కష్టపడ్డాను
- పీపీపీని వ్యతిరేకిస్తారు... భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ మాత్రం మాదంటారు
- రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు ప్రోగ్రెస్ రిపోర్ట్... ఆర్థిక పరిస్థితిపై ప్రజెంటేషన్
- విభజన నాటి నుంచి ఏపీ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల వివరణ
- విభజన-విధ్వంస నష్టాలు... ప్రభుత్వ చర్యలు... భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా ప్రజెంట్ చేసిన సీఎం



**అమరావతి, ఆగస్టు 4 (వార్తాప్రభ) :** విభజన నాటి కంటే 2019-24 మధ్యన జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నష్టపోయిందని, ఈ సమస్యను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తన జీవితంలో ఎన్నడూ పడనంత కష్టాన్ని గత రెండేళ్లల్లో పడ్డానని తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని మొత్తంగా గాడిలో పెట్టేశామని చెప్పడంలేదన్న సీఎం... రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేలా పోయిన బ్రాండ్‌ను ఎస్టాబ్లిష్ చేశామన్నారు. ఆర్థిక వెసులుబాటు లేకున్నా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమాన్ని అందిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాలు.. ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలు ప్రజలకూ తెలియాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా కాన్ఫరెన్స్‌లో రెండేళ్ల ఆర్థిక స్థితిగతులపై సీఎం చంద్రబాబు ప్రోగ్రెస్ రిపోర్ట్ ప్రజెంట్ చేశారు. 2019--24 మధ్య రాష్ట్రంలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు భయపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఆ పాలనపై ప్రజల్లో వచ్చిన నిశ్శబ్ద విప్లవమే 2024 ఎన్నికల ఫలితా లని చెప్పారు. 2024 ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తా మని, బ్రాండ్ ఏపీని తిరిగి తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని సీఎం అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. చెప్పిన విధంగా.. ఇచ్చిన తేదీల్లో సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. సంక్షేమం తో పాటు రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి ఆదాయం పెరగాలంటే ముందుగా అభివృద్ధి జరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకే పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతులు, కొత్త రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని.. ఆ మేరకు కొత్త పాలసీలు తెస్తుందని సీఎం వివరించారు.

**సమర్ధవంతంగా పనిచేస్తే ప్రజలు సహకరిస్తారు..** ప్రభుత్వం సమర్ధంగా పనిచేస్తే ప్రజలు కూడా అభివృద్ధిలో ఏ స్థాయిలో భాగస్వాములు అవుతారో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం చాటిచెప్పిందని ముఖ్యమంత్రి అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెక్కలు వచ్చిన భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. ఉత్తరాంధ్రను అంతర్జాతీయ అవకాశాలకు గేట్‌వేగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. దీన్ని ప్రజలు గ్రహించారు కాబట్టే... ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి ప్రజల నుంచి చక్కటి మద్దతు లభించిందని ముఖ్యమంత్రి అన్నారు. పీపీపీ పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతుంటే వ్యతిరేకించిన వారు... అదే పీపీపీ పద్దతిలో చేపట్టిన భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ క్రెడిట్ మాత్రం తమదని చెప్పుకుంటున్నారని సీఎం విమర్శించారు. పెట్టుబడులు వస్తే పరిశ్రమలు వస్తాయని.. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు, ఆదాయం పెరుగుతాయని.. ఆదాయం పెరిగితే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**గుంతల రోడ్లు.. గుదిబండ అప్పులు...** 2019--24 మధ్య రాష్ట్రాన్ని విషవలయంలోకి నెట్టారని... రోడ్లన్నీ గుంతలమయమయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడంతోపాటు అభివృద్ధి వేగాన్ని నిలిపివేశారని అన్నారు. ఆదాయాలు తగ్గి.. ఖర్చులు పెరిగిన పరిస్థితుల్లో అప్పులు పెంచుకుంటూ వెళ్లారని, చివరకు రాష్ట్రం దివాళా తీసే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. 2019లో పరిపాలన ప్రారంభించిన తీరు ప్రజా వేదిక కూల్చివేతతోనే స్పష్టమైందని పేర్కొన్నారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టి మరీ ప్రజా వేదికను కూల్చారు. దీన్ని గర్వం అనాలా..? మదం అనాలా..? దీనికి పేరే లేదేమో..? అని సీఎం ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాలనలో విధానపరమైన నిర్ణయాల కంటే విధ్వంసకర చర్యలకే గత ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించారు. 2019--24 మధ్య రాష్ట్రాన్ని అన్ని విధాలుగా వెనక్కి నెట్టారని సీఎం అన్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో పురోగతి ఆగిపోయిందని, రోడ్ల నిర్వహణ సరిగాలేక గుంతలమయంగా మారాయని తెలిపారు. శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతినడంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గిందన్నారు. పరిశ్రమలు రావాల్సిన చోట ఉన్నవి కూడా వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందని, కొత్త పెట్టుబడులు లేకుండా పోయాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం తీవ్రంగా దిగజార్చిందని చంద్రబాబు విమర్శించారు. నాటి ప్రభుత్వ నిర్వాకం వల్ల అప్పులు రూ. 9.74 లక్షల కోట్లకు చేరాయని, అప్పులు తీర్చే సామర్థ్యం లేని రాష్ట్రంగా నీతి ఆయోగ్ పేర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదాయాలు తగ్గుతున్నా ఖర్చులు మాత్రం పెరిగాయని, ప్రభుత్వ ఆస్తులు, భూములను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చారని ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీసే స్థాయికి చేరడంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

**కేంద్ర నిధులూ దారి మళ్లించారు..** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన పథకాల నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించిందని సీఎం ఆరోపించారు. కేంద్ర నిధుల వినియోగంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానం కారణంగా కేంద్రం ప్రత్యేకంగా చట్టం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. కేంద్రం ఇచ్చే నిధులను నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించేలా వ్యవస్థను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి ప్రభుత్వం... చివరకు మద్యం ఆదాయాన్ని ముందుగానే తాకట్టు పెట్టి రూ.25 వేలకోట్లు అప్పులు తెచ్చిందని చంద్రబాబు విమర్శించారు.

# సరైన వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించ కూడదనేదే "ఎన్డీయే" లక్ష్యం

- రెండేళ్ల పాలనకు నిండేన అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం.
- ఐదేళ్ల విధ్వంస పాలనకు, రెండేళ్ల వికాస పాలనకు ప్రజలే సాక్ష్యం.
- సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రజల్లో సంతృప్తి
- రాష్ట్ర మంత్రులు వై.సత్య కుమార్ యాదవ్, కొలుసు పార్ధసారథి లతో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి




**నూజివీడు,ఆగస్టు 4 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో మంగళవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి కలసి రూ 1.93 కోట్లతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రభవనానికి భూమిపూజలు, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరణ, నూతన విలేజీ హెల్త్ క్లినిక్ భవనతాళాలను రాష్ట్ర మంత్రులు వైద్యఅధికారులకు అందజేశారు. రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అనంతరం శ్రీ కోదండ రామస్వామి కళ్యాణమండపంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సరైన వైద్యం అందక ఏ ఒక్కరూ మరణించ కూడదనేదే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని అన్నారు. గత ప్రభుత్వం వైద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, పేదలు ఆరోగ్యానికి తూట్లు పొడిచారని అన్నారు. శంకుస్థాపన చేసిన ఈ ప్రాథమిక వైద్యశాలను 2027 మార్చి నాటికి పూర్తిచేసి, ప్రజలు వాడుకులోకి తెస్తామని అన్నారు. ఇదే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గత ప్రభుత్వం మూడుసార్లు శంఖుస్థాపనలు, మూడు జీవోలు ఇచ్చారని, కాని ఒక్కరూపాయి నిధులు మంజూరు చెయ్యలేక పోయారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వైద్యదేవాలయంగా రూపుదిద్దుతామని అన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ 1,200 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఆరోగ్య మౌళికవసతులు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, గత రెండేళ్లలో 12 వేలకుపైగా ఆరోగ్య సిబ్బందిని, 3 వేలు మంది వైద్యులు, స్పెషలిస్ట్ వైద్యులు నియామక ప్రక్రియ చేపట్టామని తెలిపారు. కొన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పూర్తి అయ్యాయని, కొన్ని నిర్మాణ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరో రూ 350 కోట్లతో రాష్ట్రంలో ఆయుష్ హాస్పిటల్స్ నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిరుపేద, మధ్యతరగతి కుటుంబానికి ఉచితమైన, నాణ్యమైన ఆరోగ్యసేవలు అందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేకకృషి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వంలో కన్నా ఓపి, ఇన్ పేషెంట్ల సంఖ్య డబుల్ అయ్యిందని, వైద్యసేవలుపై ప్రజలు సంతృప్తిస్థాయి మరింత పెరిగిందన్నారు. ఐవిఆర్ఎస్ పోనుకాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయం గత ప్రభుత్వం ఐదుఏళ్లలో 61 శాతం ఉంటే రెండు ఏళ్లలో కూటమి ప్రభుత్వం 76 శాతం ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంవలన నిరుపేదలు వైద్యసేవలు పొంది ఆరోగ్య వంతులుగా విద్య,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం మంచి శుభపరిణామం అన్నారు. ప్రభుత్వవైద్యులు, సిబ్బంది ప్రజలకు మంచి వైద్యసేవలు అందించవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని, అమ్మ జన్మనిస్తే మీరు పునర్జన్మనిస్తారని గుర్తుతెరగాలని కోరారు. సంజీవిని కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 950 మెడికల్ మొబైల్ వ్యాన్ల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రజలకు మూడువేలు విలువచేసే వివిధ రకాలు పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చునని అన్నారు. మూత్రపిండాలు వ్యాధి నుండి ప్రజలను రక్షించేందుకు డయాబెటిస్, హైపర్ టెన్షన్ సర్వేలను చేస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరోగ్య ముందే గుర్తించడం ద్వారా ముందస్తు వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా క్యాన్సర్ వంటి రోగాలను నిరోధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్యపరీక్షలు చేసామని, అవసరమైన వారికి వైద్యసలహాలు మందులను అందజేశామని తెలిపారు.


**కోర్టు ప్రకటన**

IN THE COURT OF THE 2nd CIVIL JUDGE (JUNIOR DIVISION ) AT VIJAYAWADA.

O.S No: 1281/2024

Between :-

UNION BANK OF INDIA VIJAYAWADA Governorpet BRANCH, Rep by its CHIEF MANAGER. CUM AUTHORISED OFFICER RAJESWARI.........Plaintiff

AND

M/S Ramana offset Printers Prop: Bogadi Pandu Rangarao ....Defendant

To,

M/S Ramana Offset Printers proprietor, Bogadi Pandu Rangarao, S/o Kotiswamy, R/o D.No: 26-13-46, Sanyasiraju street, Gandhinagar Vijayawada, NTR District. ............Defendant

పై నెంబరు దావాలో వాది తనకు రావాలసిన బాకీ మొత్తంను రాబట్టు కొనుటకు ప్రతివాది అయిన మీ పై దావా దాఖలా చేసియున్నారు. సదరు ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపిన తీసుకొనకుండా త్రిప్పిపంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.18-08-2026న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 18-08-2026

ఇట్లు:- హూరున్నాసా బేగం
న్యాయవాది
విజయవాడ-1.
ఫోన్ :9848471048



**దస్తావేజులు పోయినవి**

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ టౌన్, భవానీపురం, ఎపిహెచ్‌బి కాలనీ, పాత యంఐజి, డోరు నెం.76-60-7/5 కాపురస్తులు తానూరి దుర్గారావు గారి కుమారుడు తానూరి వెంకట వరప్రసాద్ అనే నా పేరిట విజయవాడ జిల్లా రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, నెం.10571/2006రు మరియు లింకు దస్తావేజు నెం.4847/2002రుగా రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులతో పాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ఇంటి సామానులతోపాటు ఇల్లు మారే సందర్భంలో ఎక్కడో జారిపడిపోయినవి. చుట్టుప్రక్కల మరియు మా ఇంటిలో ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ దస్తావేజులు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9441520603



**పాస్‌పోర్టు పోయినది**

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, గోపాలపురం గ్రామం, పోతవరప్పాడు పంచాయితీ, డోరు నెం.3-32 కాపురస్తులు మేకా రాజేష్ గారి భార్యయున్నూ, శరణాల వెంకటేశ్వరరావు గారి కుమార్తెయున్నూ అయిన మేకా అమని అను నా పేరిట హైదరాబాద్‌లో ది.21-09-2016లో జారీకాబడిన పాసుపోర్టు నెం.పి4533809 గల ఒరిజినల్ పాసుపోర్టు మరియు కొన్ని కాగితములు కలిగి ఉన్నటువంటి ఫైల్‌ను బండికి తగిలించుకొని ది.01-08-2026వ తేదీన మా ఇంటి వద్ద నుండి విజయవాడ, వన్‌టౌన్ మార్కెట్ వైపు వెళ్లుచుండగా మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పాసుపోర్టు కలిగిన ఫైల్‌ను పరిసర ప్రాంతములో ఎక్కడ వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 9000095019


# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేద్దాం

- జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధసారథి తెలిపారు.



**బాపట్ల,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాల మండలం కొత్తపేట ప్రాంతానికి వస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నేతన్న సేవ పథకం ద్వారా చేనేతలకు నగదు పంపిణీ కార్యక్రమం చేరాలలో జరగనుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పర్యటించే ప్రాంతాలను మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజా ప్రతినిధులు కలిసి మంగళవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో పర్యటించారు. సభా వేదిక, హెలిప్యాడ్, చేనేతలతో మాట్లాడే ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి మార్గ నిర్దేశం చేశారు. ముందుగా చేనేత పెద్దలతో సమావేశమయ్యారు. తదుపరి మీడియాతోను మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా చేనేతల కష్టాలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేతలకు వరాలు కురిపించారని మంత్రి తెలిపారు. చేనేతలు పడుతున్న కష్టాలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందించే ప్రక్రియకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. చేనేతలకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. దాదాపు 50వేల మంది పైగా చేనేతలకు నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నెల రూ.నాలుగు వేలు చొప్పున పింఛన్ ఇస్తున్నారని, హ్యాండ్లూమ్ వినియోగించే చేనేతలకు 200 యూనిట్లు, అలాగే పవర్ లూమ్ వినియోగించే చేనేతలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చేనేతల ఉద్యమకారుడు ప్రగడ కోటయ్య స్వగ్రామం చీరాల కావడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని స్పష్టం చేశారు. చేనేతల సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఒకప్పుడు అభివృద్ధికి నోచుకోని కోస్తా ఆంధ్ర భవిష్యత్తులో గ్రోత్ ఇంజన్ లా మారుతోందని చెప్పారు. ముఖ్యంగా పర్యాటక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అభివృద్ధి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ఇందులో భాగంగా కోస్తా తీర ప్రాంతాల రహదారులను అనుసంధానం చేస్తూ అభివృద్ధిలోకి నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, హ్యాండ్లూమ్స్ ఛ టెక్స్ టైల్స్ కమిషనర్ రేఖరాణి, జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య, బుడా చైర్మన్ సి హెచ్ రాజశేఖర్ బాబు, చీరాల, బాపట్ల, రేపల్లె ఆర్డీఓ లు నరసింహారావు, ఏ.హరి కుమార్, బి.శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 న బీసీ రక్షణ చట్టంపై కీలక భేటీ

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రక్షణ చట్టం తుది రూపు ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా విజయవాడలోని ఓ హోటల్ లో కీలక సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా, బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి చర్యలు ప్రారంభించామన్నారు. బీసీలను కులాలు, వృత్తుల పేరుతో దూషించినా, వారిపై దాడులకు, దౌర్జన్యాలకు దిగినా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా రక్షణ చట్టం రూపొందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీలపై జరిగే దాదాపు 15 రకాల దాడులు, వేధింపులను ఈ చట్టం కింద నేరాలు గుర్తిస్తామన్నారు. బీసీ రక్షణ చట్టంలో భాగంగా కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. గత సాధారణ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఇప్పటికే చట్ట రూపకల్పనకు పలు పర్యాయాలు కేబినెట్ లో ఉన్న ఎనిమిది మంది బీసీ మంత్రులు పలు పర్యాయాలు భేటీ అయ్యామన్నారు. భారత రాజ్యాంగానికి లోబడి పలు చట్టాలను పరిశీలించి, అధికారులు బీసీ రక్షణ చట్టానికి తుది రూపు తీసుకొచ్చారన్నారు. ఈ ముసాయిదా చట్టానికి తుది రూపు ఇచ్చే క్రమంలో బీసీ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులతో కీలక భేటీ విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ లో బుధవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తనతో పాటు ఏడుగురు బీసీ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్ధసారథి, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హోం మంత్రి అనిత, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కూడా హాజరుకానున్నారన్నారు. వారితో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఆరుగురు ఎంపీలు ఈ సమావేశం పాల్గొననున్నట్లు తెలిపారు. వారిచ్చే సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుని బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇచ్చి, సీఎం చంద్రబాబునాయుడుకు అందజేయనున్నామన్నారు. బీసీల అభ్యున్నతికి, గౌరవ ప్రదమైన జీవనానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. దేశంలోనే బీసీలకు సంబంధించి ప్రత్యేక రక్షణ చట్టం తెస్తున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుందని మంత్రి సవిత తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి స్థాపన చేసిన హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్



**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ యువ నాయకులు ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, విస్సన్నపేట మండలం టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, విసన్నపేట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలో వైద్య సేవలు 24 అవర్స్ అందించాలని వారు వినతి పత్రం అందించారు.

## నమ్మి చెడవద్దు - ఎస్ ఐ అర్జునరాజు



**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** సెల్ ఫోన్ వినియోగం బాగా పెరిగిందని రీల్స్ ఇన్స్టాగ్రామ్ సోషల్ మీడియా ద్వారా ఆర్థిక ఎదుగుదల లక్ష్యంగా కొందరు సక్రమ మార్గంలో వెళుతుంటే మరికొందరు అక్రమార్జనకు సైబర్ క్రైమ్ చేసేందుకు రకరకాల మార్గాలను వారధిని చేసుకుంటున్నారని ఎస్ ఐ అర్జునరాజు అన్నారు. ఫోన్ల ద్వారా వచ్చే మెసేజ్ లను అన్ని నమ్మవద్దని సైబర్ క్రైమ్ కూడా అయ్యే అవకాశం ఉంటుందని ఏ విషయాన్ని బ్లైండ్ గా నమ్మవద్దని సంబంధిత అధికారులను సంప్రదించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. వెహికల్ కు జరిమానా పడితే ఫోన్లో కనపడిన ప్రతి యాప్ ఓపెన్ చేసి జమ చేస్తే నష్టపోతారన్నారు. ఒక్కొక్కసారి పక్క రాష్ట్రాల నుండి మీ కుటుంబ సభ్యుల వివరాలు తెలియజేస్తూ కేసులో ఇరుక్కున్నారని కొంత సొమ్ము పంపమని ఫేక్ కాల్స్ వస్తూ ఉంటాయి వాస్తవాలు తెలియకుండా తొందరపడి ఫోన్ పే గూగుల్ పే ద్వారా సొమ్ము పంపవద్దని ఆయన చెప్పారు. డబ్బు ఎవరికీ ఉచితంగా రాదని ఫోన్ ద్వారా మనం నగదు పంపే సమయంలో ఒకటికి నాలుగు సార్లు ఆలోచించుకోవాలన్నారు.

## ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఛైర్మన్ గా బొంతు



**కాకినాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కర్ రావు కాకినాడ జిల్లా అధ్యక్షునిగా బొంతు శ్రీనివాసరావుని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సంఘాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఉద్యోగుల సమైక్యతతో పాటు అందర్నీ కలుపుకుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉద్యోగుల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్లు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సిబ్బంది బొంతు శ్రీనివాస రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె. కిషోర్, రామారెడ్డి, పతాంజలి,పి. వెంకటేశ్వరరావు,పి. సురేష్,నక్కా ఆదిలక్ష్మి,జి. రమణమ్మ, తదితరులు శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.

## లింగారెడ్డిపాలెం లో పశు వైద్య శిబిరం ప్రారంభం



**కోడూరు,ఆగష్టు 4(వార్తాప్రభ) :** దివిసీమ గాంధీ మాజీ మంత్రివర్యులు మండలి వెంకటకృష్ణారావు జయంతిని పురస్కరించుకుని కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో కే డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా, ముద్దినేని చందర్రావు, పశుసంవర్ధక శాఖ ఏడిఏ తోట వేణు లు ప్రారంభించారు. ముందుగా వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి దివిసీమ ప్రాంతానికి కృష్ణారావు చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్పర్సన్ కోట సుబ్బారావు, యర్రంశెట్టి దామోదర్ రావు, చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వర రావు, పోతయ్య మాస్టర్, మహమ్మద్ లతీఫ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జరుగు ఆదినారాయణ , డాక్టర్ షఫీ, డాక్టర్ రోహిత్, 1962 మొబైల్ అంబులెన్స్ డాక్టర్ ప్రియ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలలో దస్తూరి శిక్షణ



**గానుగ పాడు (తిరువూరు రూరల్),ఆగష్టు 4 (వార్తాప్రభ) :** విద్యార్థుల చేతి రాత(దస్తూరి )బావుంటే తక్కువ సమయంలో ఎక్కువ వాక్యాలను అర్థవంతంగా రాయడానికి వీలుంటుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడు ప్రధానోపాధ్యాయులు ఎస్ కె. బాబా సాహెబ్ అన్నారు. ఫలితంగా పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి అవకాశం ఉంటుందని వివరించారు . పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ సౌజన్యంతో ప్రముఖ చేతి రాత నిపుణులు యం. మధు విద్యార్థులకు దస్తూరి శిక్షణ ఇస్తున్నట్లు మంగళవారం ఆయన తెలిపారు.

## అత్యధిక జనాభా ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలి

**---జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ డిమాండ్.**



**విజయవాడ, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** గవర్నర్ కోట కింద భర్తీ చేయనున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాదవ సామాజిక వర్గం రాష్ట్రంలోని అతిపెద్ద వెనకబడిన వర్గాలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో, పాడి పరిశ్రమలో అలాగే కూటమి ప్రభుత్వ అద్భుత విజయంలో యాదవ సమాజం క్రియాశీలక పాత్ర వహించిందని మేకల రాములు ఆ ప్రకటనలో తెలిపారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీ వెన్నుముకగా అధిక శాతం యాదవులు నిలిచారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న నేటికీ యాదవ సామాజిక వర్గానికి తగు ప్రాధాన్యత లభించలేదన్నారు. ఈ సమయంలో యాదవులకు ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను యాదవులు కోల్పోయారన్నారు. లక్షలాది మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న యాదవ వర్గాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించడం సమంజసం కాదన్నారు. సామాజిక న్యాయం అంటే సంక్షేమ పథకాలు కావని సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కూడా అవసరమన్నారు. త్వరలో భర్తీ చేయనున్న రెండు గవర్నర్ కోట ఎమ్మెల్సీ స్థానాలలో యాదవ సామాజిక వర్గానికి తప్పనిసరిగా ఒక స్థానాన్ని యాదవ ప్రాతివిద్యం లేని జిల్లాలో యాదవ నాయకునికి కేటాయించవలసిందిగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరారు. యాదవ సమాజానికి ఒక ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం అంటే ఒక వ్యక్తికి అవకాశం ఇవ్వటం కాదని, లక్షలాది మంది యాదవుల ఆత్మగౌరానికి, సామాజిక న్యాయానికి, రాజకీయ హక్కులకు గౌరవం ఇవ్వటమేనని మేకల రాములు పేర్కొన్నారు.

## 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026ను జయప్రదం చేయండి

**-- పి. రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి, కాకినాడ జిల్లా**



**కాకినాడ, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ (డిఎస్టి) ఆధ్వర్యంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ (ఎన్ సిఎస్ టి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (ఏపీసిఒఎస్టి) పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026 గోడ పత్రికను కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి కోసం విజ్ఞానం ఆవిష్కరణలు అనే ప్రధాన అంశంతో నిర్వహిస్తున్న 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలు,నవీన ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, ఆశ్రమ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రతి పాఠశాల కనీసం ఒక ప్రాజెక్టును సిద్ధం చేసి ఈ నెల 12వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఏడాది జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో వ్యర్థాల నిర్వహణ,శక్తి,నీటి సంరక్షణ, ఆహారం--వ్యవసాయం--ఆరోగ్యం మరియు భారతీయ జ్ఞాన వ్యవస్థల అనువర్తనం వంటి సమకాలీన అంశాలపై విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను రూపొందించి సమర్పించే అవకాశం ఉందని తెలిపారు. డివిజన్ స్థాయి సైన్స్ ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమాలు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026కు సంబంధించిన డివిజన్ స్థాయి సైన్స్ ఉపాధ్యాయుల ఓరియంటేషన్ కార్యక్రమాలు ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఆగస్టు 5వ తేదిన కాకినాడ డివిజన్ ఉపాధ్యాయులకు కాకినాడలోని పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో ఆగస్టు 6వ తేదిన పెద్దాపురం డివిజన్ ఉపాధ్యాయులకు పెద్దాపురంలోని శ్రీ ప్రకాశ్ సినర్జీ పాఠశాలలో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ప్రతి పాఠశాల నుండి సైన్స్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాల్గొని విద్యార్థులను శాస్త్రీయ పరిశోధనల వైపు ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఉప విద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ, పెద్దాపురం ఉప విద్యాశాఖాధికారి ఈ. ప్రభాకర్ శర్మ, డీసీఈబీ కార్యదర్శి కె. వెంకటరావు, కాజులూరు మండల విద్యాశాఖాధికారి-1 డి.డేవిడ్,గొల్లప్రోలు మండల విద్యాశాఖాధికారి-2 బి.శివప్రసాద్, ప్రత్తిపాడు మండల విద్యాశాఖాధికారి-1 వి.రాజాబాబు, ప్రత్తిపాడు మండల విద్యాశాఖాధికారి-2 వై.అచ్చిరాజు,32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్--2026 జిల్లా అకడమిక్ కో-ఆర్డినేటర్ కె. వెంకటరావు, వనరుల వ్యక్తి (రిసోర్స్ పర్సన్) ఎం. సుదర్శన్ బాబు, కాకినాడ జిల్లా జిల్లా సైన్స్ అధికారి (ఇన్‌చార్జి) కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జూలై నెల మద్యం అమ్మకాలు 22 శాతం వృద్ధి



**నూజివీడు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ &ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2026 జూలై నెలలో మద్యం అమ్మకాలు గత ఏడాది ఇదే నెలతో పోల్చితే గణనీయమైన వృద్ధిని నమోదు చేశాయి. అధికారిక గణాంకాల ప్రకారం, 2025 జూలై నెలలో ?13.63 కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదుకాగా, 2026 జూలై నెలలో ?16.57 కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదయ్యాయి. దీంతో ?2.94 కోట్ల మేర అదనపు అమ్మకాలు నమోదై, గత ఏడాదితో పోల్చితే సుమారు 22 శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, 2024 జూలై నెలలో కేవలం ?9.76 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినవి అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న నాటుసారా నిర్మూలన కార్యక్రమం -- "నవోదయం--2.0" ద్వారా నాటుసారా తయారీ, రవాణా, నిల్వ, విక్రయాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం రవాణా, విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా మరియు నిరంతర ప్రత్యేక దాడులు నిర్వహించడంతో అక్రమ మద్యం లభ్యత గణనీయంగా తగ్గింది. "నవోదయం--2.0" కార్యక్రమం సమర్థవంతమైన అమలు ఫలితంగానే 2026 జూలై నాటికి మద్యం అమ్మకాలు ?16.57 కోట్లకు చేరుకున్నాయి. ఇది 2024 జూలైతో పోల్చితే సుమారు 69.77 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "నవోదయం--2.0" కార్యక్రమం అక్రమ నాటుసారా నిర్మూలనలో సాధించిన విజయానికి స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తున్నాయి. నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో నాటు సారా తయారీ, రవాణా, నిల్వ, విక్రయాలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించినట్లయితే, వెంటనే నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గారి మొబైల్ నంబర్ 9440902462కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. మస్తానయ్య తెలిపారు.

## మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు

**● కానుమోలు శాఖ గ్రంథాలయంలో రానా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో**




**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి, తెలుగు జాతి గర్వకారణం శ్రీ మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా బాపులపాడు మండలం కానుమోలు శాఖ గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు సమాజానికి, రాజకీయ రంగానికి, సాంస్కృతిక వికాసానికి శ్రీ మండలి వెంకటకృష్ణారావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నిరాడంబర జీవనం, గాంధేయ సిద్ధాంతాలు, సమాజ సేవ ఆయన జీవితానికి ఆదర్శమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థి దశ నుంచే గాంధేయ భావాలకు ఆకర్షితులై క్విట్ ఇండియా ఉద్యమంతో పాటు విద్యార్థి కాంగ్రెస్ ద్వారా చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతంలో పేదలకు సుమారు 15 వేల ఎకరాల బంజరు భూముల పంపిణీకి కృషి చేయడంతో ప్రజలు ఆయనను "దివిసీమ గాంధీ"గా గౌరవించారని తెలిపారు. 1975లో సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగా ఉన్న సమయంలో ప్రపంచంలోనే తొలి ప్రపంచ తెలుగు మహాసభలను అత్యంత వైభవంగా నిర్వహించి తెలుగు భాష, సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటారని అన్నారు. అలాగే 1977 దివిసీమ ఉప్పెన అనంతరం బాధితులకు పునరావాసం కల్పించి ఆ ప్రాంత పునర్నిర్మాణానికి విశేషంగా శ్రమించారని గుర్తుచేశారు. గ్రంథపాలకుడు ఎస్. రహీం మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, అనంతరం ప్రజాప్రతినిధిగా, మంత్రిగా సమర్థవంతంగా సేవలందించారని తెలిపారు. అవనిగడ్డలో గాంధీ క్షేత్రాన్ని స్థాపించి గ్రామీణాభివృద్ధి, గ్రంథాలయాల ఏర్పాటు, విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మండలి వెంకటకృష్ణారావు జీవిత విశేషాలను తెలుసుకుని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## హనుమాన్ జంక్షన్‌లో టీడీపీ ఇంటింటికీ ప్రచారం

**● కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించిన టీడీపీ నాయకులు**



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో 'ఇంటింటికీ రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే ప్రజల క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకోవడంతో పాటు వారి సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాకు సెలెక్ట్ అయిన పల్లెపాలెం విద్యార్థులు




**కృత్తివెన్ను,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఇటీవల గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన అమరావతి ఛాంపియన్ షిప్ లో భాగంగా అండర్ 17 క్యాటగిరి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాలెం విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. వాలీబాల్ కేటగిరీలో కొల్లాటి హర్ష సాయి బాలికల విభాగంలో లాంగ్ జంప్ లో తిరుమాని శివ నాగ పావని వంద మీటర్ల పరుగు పందెంలో తిరుమాని దీక్షిత కృష్ణాజిల్లా కు ఎంపికయ్యారు ఈ సందర్భంగా పిడి శ్రీమతి త్రివేణి ని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు టీవీవీ ప్రసాద్ కొప్పినీడి సూర్యప్రకాష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## గడప గడపకు వైసీపీ జెండా ఆవిష్కరణకు శ్రీకారం

**-మాజీ వార్డ్ మెంబర్ లకు పవన్**




**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మూడవ వార్డులో వైసీపీ అభిమానులు కార్యకర్తలు సానుభూతిపరులు గృహాల పైన వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని గడపగడపకు మాజీ వార్డ్ మెంబర్ లకుశీ పవన్ శ్రీకారం చుట్టడం జరిగింది అని చెప్పారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండటం ప్రజల సమస్యలు తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించటం వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి, జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్.వి కుటుంబరావుల స్ఫూర్తితో వ్యక్తిగతంగా ముందుకు అడుగు వేయటం జరుగుతుందన్నారు. అభిమానుల గుండెలలో జోష్ నింపే లక్ష్యంగా గడపగడపకు మేమంతా సిద్ధం జండా ఆవిష్కరణ కార్యక్రమాని కి తొలి అడుగు వేసామన్నారు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జెడ్పిటిసి ఎన్నికలకు చంద్రునికో నూలు పోగు వలె మా వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట మండల వైసిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సానం సతీష్ పాల్గొన్నారు.

## రైతన్నలకు సూచనలు ఇచ్చిన శాస్త్రవేత్తలు





**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లోని తెల్లదేవరపల్లి, చంద్రుపట్ల మండల కేంద్రమైన విస్సన్నపేట గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్నినో పరిస్థితులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో డాటి శ్రీనివాస్, లామ్ శాస్త్రవేత్త, డా యూ విజయ భాస్కర్ రెడ్డి, డా టి జస్వంత్ రెడ్డి గరికపాడు వ్యవసాయ పరిశోధన కేంద్రం మరియు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎల్నినో పరిస్థితుల దృశ్య రైతులకు వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. శాస్త్రవేతల బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించి విత్తన గుళికలు, అంతర్ పంటలు ప్రత్యామ్నాయ పంటలు గురించి అవగాహన కలిగించారు. వరి లో కలుపు నివారణ తదుపరి విత్తన గుళికల తయారు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటు ఏడిఎ కె శశికళ, ఏఒ జీ రాజ్యలక్ష్మి, ఎఈఒ ఉషారాణి, రైతు సేవ కేంద్రం,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం-కూటమి నాయకులు



**కృత్తివెన్ను,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం మునిపెడ పంచాయితీ లో మంగళవారం (బూత్ నెం 171 బూత్ నెం,172)లో రాష్ట్ర ప్రభుత్వం "రెండేళ్ళ నమ్మకం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలమేరకు " కూటమి నాయకులు పిన్నెంటి రత్తయ్య దాసరి ఆదినారాయణ కూనసాని శ్రీనివాసరావు పాలపర్తి రాజేష్ తోట జయబాబు తోట నాగబాబు దాసరి మురళీకృష్ణ కాకర బాలశౌరి గంటా బాలమురళీకృష్ణ దాసరి సుబ్రమణ్యం, ఇల్లూరి సుబ్బారావు దాసరి భావన్నారాయణ,యుంగళ పెంటయ్య,మరియు గ్రామస్తులు పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమం కార్యక్రమాలను తల్లికి వందనం,పెన్షన్లు పెంపు అన్నదాత సుఖీభవ సిఎమ్ఆర్ఎఫ్ అందించటం డ్రింకింగ్ వాటర్ రోడ్లు మరియు మౌలిక సదుపాయాలు అభివృద్ధి మరియు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతున్న కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకుని స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం దుందుభి మోగించాలని కూటమి నాయకులు ప్రజలను చైతన్య పరిచారు.

# జవహర్ నగర్‌లో 'బద్‌లవ్ జరూరీ హై' గోడపత్రిక ఆవిష్కరణ

**సెప్టెంబర్ 1న నిర్వహించే 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలని సీపీఐ పిలుపు**



**జవహర్ నగర్, ఆగస్టు 04:(వార్తా ప్రభ)**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన 'బద్‌లవ్ జరూరీ హై' మార్పు అత్యవసరం, కార్యక్రమంలో భాగంగా 'చలో ఢిల్లీ' గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. జవహర్ నగర్ జీహెచ్‌ఎంసీ ఆఫీస్ వద్ద ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సీపీఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ హాజరై గోడపత్రికను విడుదల చేశారు.

**ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు** ఈ సందర్భంగా ముఖ్య అతిథి తోటపల్లి శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ పిలుపునిచ్చిన పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 6 నుండి 14 వరకు నిరసన పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న: ఢిల్లీలో జరిగే భారీ 'చలో ఢిల్లీ' నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పాల్గొన్న నాయకులు** ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. వెంకటాచారి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప్ నాయక్, ఏఐటీయూసీ కాప్రా మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, సీపీఐ నాయకులు పి. నరసింహా, అశోక్ చారి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కృషి

**జీడిమెట్ల డివిజన్ వాసికి రూ. 2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీ పత్రం అందజేత**

**చింతల్ పార్టీ కార్యాలయంలో పత్రాలు అందించిన బీఆర్ఎస్ నాయకులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4, (వార్తాప్రభ) :** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఏకైక లక్ష్యంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ. వివేకానంద్ నిరంతరం శ్రమిస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. జీడిమెట్ల విభాగం (డివిజన్) పరిధికి చెందిన నిరుపేద దరఖాస్తుదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీ పత్రాలను మంగళవారం నాడు బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 132-జీడిమెట్ల విభాగం పరిధిలోని వెన్నెలగడ్డ ప్రాంతానికి చెందిన అన్నబోయిన శాంత (భర్త స్వర్గీయ మల్లేష్) తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని కోరగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2,00,000 ఎల్‌ఓసీ పత్రాన్ని మంజూరు చేయించారు. ఆ మంజూరి పత్రాన్ని నాయకులు బాధితురాలి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఆపత్కాలంలో రూ. 2 లక్షల వైద్య సాయం అందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎల్‌ఓసీ పత్రం అందజేసే కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, రాకేష్ జాలిగం, చంద్రశేఖర్ రెడ్డి, జయం చారి, డీజే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్‌లో ఉద్యోగుల సమస్యలపై నిర్ణయం తీసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతి రాజు రవీంద్ర రాజు**



**విజయవాడ :ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 6న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగుల సమస్యలను మంత్రుల కమిటీతో చర్చించి వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు ప్రభుత్వాన్ని కోరారు. రెండేళ్లుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఆశించిన స్థాయిలో దృష్టి సారించలేదని ఆయన అన్నారు. వెంటనే మధ్యంతర ఉపశమనం (ఐఆర్) ప్రకటించడం, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు, హెల్త్ కార్డుల ద్వారా ఉద్యోగులకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆర్థిక భారం లేని సమస్యలు కూడా వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో వీఆర్ఏలు, వీఆర్వోలు, సర్వేయర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని శాఖల పెండింగ్ అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వీఆర్ఏల గ్రేడ్-2 ప్రమోషన్లకు ఇంటర్మీడియట్ విద్యార్హతను అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.480ను స్వాగతిస్తున్నట్లు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జీవో నెం.480 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వీఆర్ఏలతో ఖాళీగా ఉన్న గ్రేడ్-2 వీఆర్వో పోస్టులను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానంలో తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# కార్మికుల హక్కులపై ఎంపీ ఫోకస్!!

● గ్రేడ్--బి రేటింగ్‌కు డిమాండ్ ● కార్మికులకు న్యాయమైన వేతనాలు ● ఈఎస్ఐ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఒక్కసారే ● ప్రైవేట్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లకు చెక్ ● స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ● ఎన్టీపీసీ సీఎండీతో ఎంపీ భేటీ



**పెద్దపల్లి ఆగస్టు 4 (వార్తాప్రభ):**రామగుండం ప్రాంత కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎన్టీపీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గుర్దీప్ సింగ్‌తో మంగళవారం న్యూఢిల్లీలో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గ్రేడ్--బి రేటింగ్ కల్పించి, అందుకు అనుగుణంగా న్యాయమైన వేతనాలు, సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, భద్రత, వేతన ప్రయోజనాలు అందాల్సిన అవసరం ఉందని ఎంపీ స్పష్టం చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను కూడా ఆయన ప్రస్తావించారు. ఈఎస్ఐ ఆసుపత్రి ద్వారా సంవత్సరానికి ఒక్కసారి మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ సౌకర్యం అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో అదనపు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల పేరుతో కార్మికులపై భారం మోపడం సరికాదన్నారు. ఈ విధానానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి కార్మికులకు అనవసర ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇదే సమయంలో రామగుండం ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఎన్టీపీసీ 800ఐ3 మెగావాట్ల సూపర్ థర్మల్ విస్తరణ ప్రాజెక్టును కూడా ఎంపీ ప్రస్తావించారు. భారీ స్థాయిలో పెట్టుబడులు, నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని తెలిపారు. ప్రాజెక్టులో స్థానిక యువతకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి భారీ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గట్టిగా కోరారు. స్థానికుల నైపుణ్యాన్ని వినియోగించుకోవడంతో పాటు వారికి శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే ప్రాంతీయంగా ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఎంపీ తెలిపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానికుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్మికుల సమస్యలు, స్థానిక యువత ఉద్యోగాల అంశంపై ఎన్టీపీసీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ వంశీకృష్ణ కోరారు. ఈ భేటీ ద్వారా రామగుండం కార్మికులు, స్థానిక యువతకు సంబంధించిన కీలక అంశాలను ఎన్టీపీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# సింగరేణికి కొత్త బలం..!!

● పీకేఓసీ-2తో అభివృద్ధికి బాట ● 860 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ● 6,500 మందికి ఉపాధి అవకాశాలు ● సింగరేణికి రూ.1.95 లక్షల కోట్ల ఆదాయం ● బీజేపీ మహిళా నేత కందుల సంధ్యారాణి



**గోదావరిఖని, ఆగస్టు 4 (వార్తాప్రభ):**సింగరేణి చరిత్రలో మరో కీలక మైలురాయి నమోదైంది. మంగళవారం గోదావరిఖని ఆర్జీ-1 వర్క్‌షాప్‌లో పీకేఓసీ-2 లోతట్టు బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయించడాన్ని పురస్కరించుకుని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి నాయకత్వంలో సింగరేణి అభివృద్ధికి మరో చారిత్రాత్మక అడుగు పడిందని ఆమె తెలిపారు. పీకేఓసీ-2 బొగ్గు బ్లాక్‌లో సుమారు 860 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండటం సంస్థకు ఎంతో ప్రయోజనకరమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 6,500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు 35 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తి కొనసాగించే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉందన్నారు. దీర్ఘకాలిక ఉత్పత్తి ద్వారా సింగరేణికి సుమారు రూ.1,95,510 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని వివరించారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వానికి సుమారు రూ.48,780 కోట్ల ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. పీకేఓసీ-2 ప్రాజెక్టు సింగరేణి ఆర్థిక బలోపేతానికి దోహదపడటంతో పాటు సంస్థ భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని అన్నారు. కొత్త ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. సింగరేణి బలపడితే కార్మికుల సంక్షేమంతో పాటు తెలంగాణ ఆర్థికాభివృద్ధి కూడా మరింత వేగవంతమవుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి పెరగడం ద్వారా విద్యుత్, పారిశ్రామిక రంగాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని వివరించారు. సింగరేణి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పీకేఓసీ-2 కేటాయింపు కార్మికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు, ఉద్యోగులకు ఆమె అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సింగరేణి అభివృద్ధి అంటే తెలంగాణ అభివృద్ధేనని సంధ్యారాణి స్పష్టం చేశారు.

# భద్రతా నిబంధనలను ఉల్లంఘించి షెడ్లు, భవనాల నిర్మాణం

● అయిన అధికారుల చర్యలు శూన్యమని ఆరోపణలు ● హైటెన్షన్ లైన్ సమీపంలో నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయో విద్యుత్ శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్. ● నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.



సుదర్శన్ నగర్ కాలనీలో అక్రమ షెడ్



ప్రభుపాద లేఅవుట్ లో అక్రమ నిర్మాణం



సుదర్శన్ నగర్ కాలనీ లో అక్రమ నిర్మాణం



ప్రభుపాద లేఅవుట్ లో అక్రమ నిర్మాణం

**శేరిలింగంపల్లి,ఆగస్టు 4 (వార్తాప్రభ):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్-49 పరిధిలోని లింగంపల్లి డివిజన్ సుదర్శన్ నగర్ కాలనీలో హైటెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ లైన్‌కు నిర్దేశిత భద్రతా దూరాన్ని పాటించకుండా షెడ్లు,భవనాలు నిర్మిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. అదే నిర్మాణ సంస్థ కాలనీలోని మరికొన్ని ప్లాట్లలో కూడా అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తోందని స్థానికులు పేర్కొన్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా,పత్రికల్లో కథనాలు వచ్చినా సంబంధిత శాఖలు స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో నిర్మాణాలకు అనుమతులు ఎలా లభిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలని విద్యుత్ శాఖను ప్రజలు కోరుతున్నారు. సీఎంసీ,శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

# మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో సిపిఆర్ అవగాహన




**హైదరాబాద్ : ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు లేదా శ్వాస ఆగిపోయిన వ్యక్తికి సకాలంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని సెంజాన్ అంబులెన్స్ ఇండియా సీనియర్ ఫ్యాకల్టీ కలారి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిలో మంగళవారం ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీపీఆర్ ప్రతి పౌరుడు తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన ప్రాణరక్షక నైపుణ్యమని ఆయన అన్నారు. ప్రమాదాలు, గుండెపోటు, శ్వాస సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వచ్చేలోపు బాధితుడికి సీపీఆర్ అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో సీపీఆర్ చేసే సరైన విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి, విద్యార్థులతో సాధన చేయించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యతో పాటు ఇలాంటి జీవన నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. సమాజ సేవలో నేటి యువత ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎడ్ల ప్రదీప్, డాక్టర్ హరిత, డాక్టర్ జి.ఎన్. జగన్ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్‌కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్, డాక్టర్ మల్లికతో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఎమ్మెల్యే గాంధీ సహకారంతో విడతల వారిగా అన్ని కాలనీలో పార్కులు, మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

**మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 4 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ పార్కులో మొక్కల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన నూతన బోర్వెల్‌ను మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్కుల అభివృద్ధి, పచ్చదనం పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో విడతలవారీగా పార్కుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పని చేయండి

**- జోనల్ కమిషనర్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 4 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ అధ్యక్షతన జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలోని అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలు, బడ్జెట్ కేటాయింపులు, పెండింగ్ ఫైళ్లు, సిబ్బంది వేతనాలు, ఇంజనీరింగ్ పనులు, అర్బన్ బయోడైవర్సిటీ, 'బిల్డ్ నౌ' దరఖాస్తులు, ఫాగింగ్ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి, పెండింగ్ అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్, సిటీ ప్లానర్, యూబీడీ, ఫైనాన్స్, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలపై కమిషనర్ కు ఏకరువు పెట్టిన ప్రజలు, నేతలు.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 4(వార్తాప్రభ):**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన బాలానగర్ డివిజన్ లోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ లో మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పుష్పగుచంతో కమిషనర్ కు అందజేసి స్వాగతం పలికారు. సమస్యలపై కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారని తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. మొదట కమిషనర్ సృజన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కరుగా చెప్పాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా భారీ వర్షాలు పడిన ప్రతీసారీ కల్యాణినగర్ ముంపునకు గురై కాలనీ మొత్తం నీటిలో మునిగిపోతుందని, దీన్ని నివారించేందుకు శాశ్వత పరిష్కారం వెతకాలని కోరారు. చెరబండరాజునగర్ కాలనీలో శ్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోకుండా ఉందని అభివృధి కోసం కృషి చేయాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు, స్థానిక ప్రజలు స్థానిక సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిగారి లక్మయ్య, మేడ్చల్ ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్,కల్యాణినగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, బాలానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డా.కిరణ్, బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కవిత కాతురాయ, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. నాలుగు నెలల తరువాత మళ్ళీ వస్తాఈ సందర్భంగా కమిషనర్ సృజన మాట్లాడుతూ స్థానిక ప్రజలు చెప్పిన ప్రతీ సమస్యను రాసుకుంటున్నామని, సాధ్యమైనంతవరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన పరిధిలో ఉన్న ప్రతీ డివిజన్ ను రోజుకు ఒకసారి తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను కేవలం రాసుకోవడమే కాకుండా సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందని తెలియజేసేందుకు నాలుగు, ఐదు నెలలకు ఒకసారి మళ్ళీ వచ్చి తప్పకుండా చెబుతానని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## మోడీ.. 'దత్తపుత్రుడు'.. అనడం ఆపేస్తారా.. ?

"ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దత్తపుత్రుడు జగన్" –ఈ మాట అన్నది చంద్రబాబో.. మరెవరో కాదు.. సాక్షాత్తూ కేంద్ర హోం శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. 2023–24 మధ్య కాలంలో రెండు దఫాలుగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీని ప్రధాని మోడీ ప్రత్యేక కోణంలో చూస్తున్నారని.. జగన్.. దత్తపుత్రుడని ఆమె చెప్పుకొచ్చారు. దీనికి ప్రధాన కారణం.. అప్పట్లో రాజ్యసభలో బీజేపీకి మద్దతు లేకపోవడంతో జగన్ స్వయంగా మద్దతు ప్రకటించారు. ఇది అప్పటి అవసరం. దీంతో జగన్ను పరోక్షంగా మచ్చిక చేసుకున్నారు. ఈ విషయంపై బీజేపీ నేతలు మౌనంగా ఉంటున్నారు. జగన్ ఇప్పటికీ దత్తపుత్రుడే అంటూ.. తాజాగా సీపీఐ రామకృష్ణ చేసిన వ్యాఖ్యల అనంతరం.. మరోసారి దీనిపై చర్చ ప్రారంభమైంది. అంతేకాదు.. ఈ ప్లేస్ను ఆక్రమించుకునేందుకు మరో నేత ప్రయత్నిస్తున్నారని కూడా రామకృష్ణ అన్నారు. ఇదిలావుంటే.. మోడీ మనసులో ఏముందన్నది మాత్రం ఇప్పటికీ బయటకు రాలేదు. అదేసమయంలో జగన్ ఏమనుకుంటున్నారన్నదీ తెలియాల్సి ఉంది. ఇక, ఇటీవల భోగాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్లు ప్రధానిని ఆకాశానికి ఎత్తేశారు. ఆయన కూడా ఎక్కడా తగ్గకుండా.. తొలిసారి చంద్రబాబు విజన్ను, స్వర్ణాంధ్రను మెచ్చుకున్నారు. కానీ, ఇది కూటమి పక్షాలకు సంతృప్తినివ్వలేదు. జగన్ను మోడీ పన్నెత్తు మాట అనకపోవడం.. కనీసం ఆయన గురించి ఒక్క విమర్శ కూడా చేయకపోవడం అనేది ఒకింత ఇబ్బందిగానే అనిపించింది. మోడీ కనుక జగన్ను విమర్శించి ఉంటే.. అనే మాట టీడీపీలో వినిపిస్తోంది. ప్రస్తుతం జగన్కు ఉన్న ఎంపీల సంఖ్య తక్కువ గానే ఉంది. ఆయన అవసరం కూడా కేంద్రంలోని మోడీ సర్కారుకు పెద్దగా లేదు. అయినా.. ఇప్పటికీ ఆయనను దత్తపుత్రుడిగానే చూస్తున్నారా? నిజంగానే ఆ భావనతోనే ఉన్నారా? అనేది తొలుస్తున్న ప్రశ్న. ఇక, జగన్పై పన్నెత్తు మాట అనేందుకు కూడా బీజేపీ నాయకులు వెనుకాడుతున్నారు. ఈ పరిణామాలు కూటమిలో చర్చకు దారితీస్తున్నాయి. జగన్ను మోడీ.. –దత్తపుత్రుడు–.. అనడం ఆపేస్తారా? అనేది ఇప్పుడు ప్రశ్న. చూడాలి.. మరి ఏం జరుగుతుందో!!.

## అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో ద్విస్వర్ణ పతకాల విజేత ఉప్పాల కోటేశ్వరరావును

## అభినందించిన కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన ఛాంబర్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ ఉప్పాల కోటేశ్వరరావును ఘనంగా అభినందించారు. కృష్ణలంకలోని పద్మావతి ఘాట్ వద్ద గల సచివాలయం లో వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఉప్పాల కోటేశ్వరరావు ఆగస్టు 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లోని లక్ష్మీ గార్డెన్స్, చంపాపేటలో నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్లో పాల్గొన్నారు. ఆగస్టు 2న జరిగిన పోటీల్లో కాటా విభాగంలో స్వర్ణ పతకం, కుమిటే విభాగంలో స్వర్ణ పతకం సాధించడంతో పాటు, మొత్తం ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌షిప్ కప్ ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ విశేష ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. అంతర్జాతీయ వేదికపై విజయవాడ నగరపాలక సంస్థకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు.

## శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మాజీ మంత్రి, ప్రముఖ ప్రజానాయకుడు, తెలుగు భాషా--సంస్కృతి పరిరక్షకుడు మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మండలి వెంకటకృష్ణారావు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం పనిచేసిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. విద్యా వికాసం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, తెలుగు భాషా మరియు సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పరిపాలనలో విలువలు, ప్రజల పట్ల అంకితభావం, నిస్వార్థ సేవ ఆయన జీవితానికి ప్రతీకలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్కూల్స్ నైట్ వాచ్మెన్ స్వీపర్స్ కు జీతాలు విడుదల చేయాలి- సిఐటియు డిమాండ్



జి కొండూరు ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి):ప్రభుత్వ స్కూల్స్ నైట్ వాచ్మెన్ కు 8 నెలలు అలాగే శానిటేషన్ స్వీపర్స్ కు 4 నెలల జీతాలు తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యం.మహేష్ డిమాండ్ చేశారు. మహేష్ నైట్ వాచ్ మన్ లతో కలిసి జి.కొండూరు గ్రామంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సిబ్బందికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నెలకు 6 వేల రూపాయల తో నెలల తరబడి జీతాలు రాక తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ స్కూల్ నైట్ వాచ్మెన్ కు 8 నెలల జీతాలు,స్కూల్ స్వీపర్స్ కు 4 నెలల జీతాలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సహృదయం తో కనీస వేతనాలు 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు మండల స్కూల్ నైట్ వాచ్మెన్ అండ్ స్వీపర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు ప్రభుదాస్ కార్యదర్శి తిరుపతిరావు సభ్యులు పాల్గొన్నారు.

# రాజగోపాలచారి మార్కెట్ స్థలానికి రెండు వారాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాజగోపాలచారి మార్కెట్ స్థలానికి రెండు వారాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గాంధీనగర్, గొల్లపూడి బైపాస్, హెచ్.బి. కాలనీ ప్రాంతాలను సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో ఇటీవల కూల్చివేసిన రాజగోపాలచారి మార్కెట్ స్థలాన్ని పరిశీలించి, ఆ స్థలం ప్రజలకు ఉపయోగపడేలా ఉండటంతో పాటు నగరపాలక సంస్థకు స్థిరమైన ఆదాయం సమకూర్చే విధంగా సమగ్ర ప్రాజెక్టు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్, అంచనాలు, కార్యాచరణతో కూడిన నివేదికను రెండు వారాల్లోగా సమర్పించాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం అక్కడ ఉన్న శిథిలాలను పూర్తిగా తొలగించి, స్థలాన్ని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదుపరి గొల్లపూడి బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న డ్రైన్ బాక్స్ కల్వర్టు పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం హెచ్.బి. కాలనీలోని అన్నా క్యాంటీన్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించారు. క్యాంటీన్‌లో పారిశుధ్య నిర్వహణ, సమయపాలన, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ప్రజల అభిప్రాయాలను సేకరించి, వారి సూచనలకు అనుగుణంగా సేవల్లో అవసరమైన మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. క్యాంటీన్ నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి. హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)క్రీడా మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బందర్ రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించారు. స్టేడియంలోని జిమ్, ఇండోర్ క్రీడా విభాగాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింక్, వాష్‌రూమ్‌లు తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్టేడియానికి వచ్చే క్రీడాకారులు, యువతకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిమ్‌లోని పరికరాలను ఎప్పటికప్పుడు నిర్వహణలో ఉంచి వినియోగానికి అనువుగా ఉండేలా చూడాలని సూచించారు. బ్యాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ రింక్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించాలని, వాష్‌రూమ్‌లలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. స్టేడియం పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, క్రీడాకారులు మరియు సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కె. దుష్యంత్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్. రత్నబాబు, ఎస్ ఎఫ్ ఓ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

- ఫౌండేషన్ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ.
- గర్భిణీలకు పౌష్టిక ఆహార కీట్లు పంపిణీ చేసిన లీ ఫౌండేషన్ ప్రతినిధులు.
- మహిళలు ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవర్చుకోవాలి.
- ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి.





విశాఖపట్నం,ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాలను అలవర్చుకోవాలని,పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లీ పౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి తెలిపారు. వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ (ఆగస్టు 1–7) ను పురస్కరించుకుని, లీ ఫౌండేషన్ మరియు రోటరీ క్లబ్ విశాఖపట్నం సంయుక్త ఆధ్వర్యంలో కంచరపాలెంలోని ఊరవి జంక్షన్ వద్ద రక్తహీనత (అనీమియా) పై అవగాహన మరియు తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూట్రిషనిస్ట్ మరియు జీఎన్ఎమ్ లు గర్భిణులు మరియు బాలింతలకు పోషకాహార లోపం నివారణ, సరైన పోషకాహారం మరియు తల్లిపాలు పట్టే విధానాల విశిష్టతను వివరించారు. అనంతరం సుమారు25 మందికి పైగా గర్భిణులు మరియు బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా లీ ఫౌండేషన్ ట్రస్టీ అల్లా లీలారాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని,లీ పౌండేషన్ ద్వారా మహిళలకు రక్తహీనత పై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పౌష్టిక ఆహారం కిట్లు అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, న్యూట్రిషనిస్ట్ మాధురి, జీఎన్ఎమ్ భాగ్యలత, లీ ఫౌండేషన్ బృందం, అలాగే రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వంశీ మోహన్, సెక్రటరీ ఎస్.ఎస్. నాగరాజు, రోటేరియన్ సత్యనారాయణ, డాక్టర్ గీతా శ్రీకాంత్, అనిల్ మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య, పరిశోధన, ఆధారపూర్వక వైద్య సేవలు మరింత బలోపేతం చేయాలి





విజయవాడ పశ్చిమ ఆగస్టు 4:(వార్తా ప్రభ ప్రతినిధి) ఆయుర్వేద విద్య, పరిశోధన మరియు ఆధారపూర్వక వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, విజయవాడ మరియు ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధనా సంస్థ మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ పరిశోధనా సంస్థ సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ ఆధ్వర్యంలో పనిచేస్తోంది. ఈ అవగాహన ఒప్పందంపై డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. బుల్లయ్య మరియు ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధనా సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్‌చార్జ్) డా. సి. మురళీకృష్ణ సంతకాలు చేశారు. **ఈ అవగాహన ఒప్పందం యొక్క ప్రధాన అంశం** Inventory of Phytodiversity of Medicinal Value in the Campus of Dr. N.R.S. Government Ayurvedic College, Vijayawada అంటే, కళాశాల ప్రాంగణంలో ఉన్న ఔషధ విలువ కలిగిన వృక్ష సంపదయొక్క సమగ్ర జాబితా తయారీ, అధ్యయనం మరియు డాక్యుమెంటేషన్ చేయడం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. టి. బుల్లయ్య మాట్లాడుతూ, ఈ అవగాహన ఒప్పందం ద్వారా కళాశాలలో పరిశోధన కార్యకలాపాలు మరింత విస్తృతమవుతాయని, అధ్యాపకులు, పీజీ మరియు యూజీ విద్యార్థులకు జాతీయ స్థాయి పరిశోధన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఆధారపూర్వక ఆయుర్వేద వైద్య విధానాల అభివృద్ధికి ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందన్నారు. ఆర్ఏఆర్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్‌చార్జ్) డా. సి. మురళీకృష్ణ మాట్లాడుతూ, పరిశోధనా సంస్థలు మరియు విద్యాసంస్థల మధ్య సమన్వయం ద్వారా నాణ్యమైన పరిశోధనలు, శాస్త్రీయ ఆధారాల సృష్టి, ప్రజలకు మరింత మెరుగైన ఆయుర్వేద వైద్య సేవల అందింపులో ఈ ఒప్పందం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, క్లినికల్ అధ్యయనాలు, శాస్త్రీయ ప్రచురణలు, విద్యార్థులు మరియు అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సదస్సులు, నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆయుర్వేద పరిశోధనలో నూతన అవకాశాలు ఏర్పడి, రాష్ట్రంలో ఆయుర్వేద విద్యాభివృద్ధికి విశేషంగా దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఐ, విజయవాడకు చెందిన డా. సవితా గోపోడ్, రీసెర్చ్ ఆఫీసర్, డా. సుజాతా దోకే, రీసెర్చ్ ఆఫీసర్ పాల్గొన్నారు. డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల తరఫున డా.మధుసూదనరావు, ప్రొఫెసర్ ఒ విభాగాధిపతి (ద్రవ్యగుణ విభాగం), డా. టి. జ్యోత్స్నకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్, డా. బి. రాజ కమలాకర్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు డా. పి. నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం డా. ఎన్.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల మరియు ఆర్ఏఆర్ఐ మధ్య విద్యా, పరిశోధన రంగాలలో దీర్ఘకాలిక సహకారానికి బాటలు వేసి, ఆధారపూర్వక ఆయుర్వేద వైద్య సేవల అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని ఇరు సంస్థల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రీసెర్చ్ ఆఫీసర్లు డా. సవితా గోపోడ్, డా. సుజాతా దోకే, కళాశాల అధ్యాపకులు డా. మధుసూదనరావు, డా. టి. జ్యోత్స్నకుమారి, డా. బి. రాజ కమలాకర్, డా. పి. నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కేశఖండన శాల సిబ్బంది, శానిటేషన్ కార్మికులకు ఆషాఢ సారె సమర్పణ







విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి) కేశఖండన శాల సిబ్బంది, శానిటేషన్ టెండర్ కార్మికులకు ఆషాఢ మాసం సందర్భంగా మంగళవారం ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె. సీనా నాయక్ దంపతులు ఘనంగా ఆషాఢ సారెను సమర్పించారు.

**కేశఖండన శాలలో ప్రత్యేక పూజలు:** ఉదయం 10:00 గంటలకు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈఓ వి.కె. సీనా నాయక్ కేశఖండన శాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈఓ సీనా నాయక్ తన ధర్మపత్నితో కలిసి, చైర్మన్ రాధాకృష్ణతో కలిసి కేశఖండన శాల వద్ద సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం అక్కడ సేవలందిస్తున్న (బార్బర్స్) ఆషాఢ సారెగా చీరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏఈఓ) తిరుమల రావు, రమేష్, సూపరింటెండెంట్ మూర్తి, హేమ, కేశఖండన శాల ఇంచార్జ్ సూపర్వైజర్ బలరామ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**జమ్మిదొడ్డి ప్రాంగణము వద్ద శానిటేషన్ కార్మికులకు సారె పూజ**కేశఖండన శాల కార్యక్రమం అనంతరం, ఇదే అధికారుల బృందం జమ్మిదొడ్డి ప్రాంతానికి చేరుకుంది. అక్కడ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో టెండర్ కార్మికులందరితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శానిటేషన్ విభాగం తరపున విధుల్లో ఉన్న మహిళా కార్మికులకు అధికారులు భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాస సారెను అందజేశారు. పరిశుభ్రతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా అధికారులు అభినందించారు. ఈ రెండు కార్యక్రమాల్లో ఆలయ అధికారులు సంబంధిత శాఖ సిబ్బంది, సూపర్ వైజర్లు మరియు పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## సౌదీలో చిక్కుకున్న భవానిపురం యువకుడికి ఊరట

### ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో స్వదేశానికి..



విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)సౌదీలో చిక్కుకు పోయిన బాధితుడు శీలం సురేష్ రెడ్డి ను ఇండియాకు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక చొరవ చూపారు.. .విజయవాడ, భవాని పురానికి చెందిన సురేష్ పది నెలల క్రితం ఉపాధి కోసం సౌదీ వెళ్ళి ఏ సీ టెక్నీషియన్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.. అక్కడ కాంట్రాక్టర్ గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లిం చకుండా , ఆహారం , ఆశ్రయం వంటి కనీస అవసరాలు కల్పించకుండా ఇబ్బందులు పెట్టాడన్నారు.. స్వదేశానికి రాకుండా అడ్డుకుంటున్నాడని కుటుంబ సభ్యులకు చెప్పుకొని ఆవేదన చెందాడు. సురేష్ కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు..సురేష్ ను ఇండియాకు రప్పించేందుకు ఎమ్మెల్యే సుజనా ప్రత్యేక చొరవ చూపారు.. త్వరితగతిన ఇండియన్ ఎంబసీ తో మాట్లాడి చర్యలు తీసుకున్నారు. బాధితుడు సురేష్ స్వదేశానికి వచ్చిన తర్వాత మంగళవారం, భవానిపురం ఎన్డీయే కార్యాలయానికి వచ్చి సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు...

## మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు నిర్వహించిన నగరపాలక సంస్థ



మచిలీపట్నం ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి):ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి రాష్ట్రాల మాజీ విద్యాశాఖ మంత్రి మండలి వెంకట కృష్ణారావు 101వ జయంతి వేడుకలను మచిలీపట్నం నగరపాలక సంస్థ మంగళవారం ఘనంగా నిర్వహించింది. వెంకటకృష్ణారావు చిత్రపటానికి నగరపాలక సంస్థ కమిషనర్ సీ.హెచ్.సీ.డి. విజయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కె. నాగరాజు, రెవెన్యూ అధికారి ఎన్. వెంకటేష్, మేయర్ (వీసీ) కె.ఎన్. ప్రసాద్‌తో పాటు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు విద్యా, సామాజిక, సాంస్కృతిక రంగాలకు అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని అధికారులు పేర్కొన్నారు.

## శ్రేష్టమైన స్నేహం



పరుల మేలు కోరేది
బ్రతుకులు సరిదిద్దేది
జీవం గల స్నేహమే
మోదానికి ద్వారమే
మంచి దారి చూపేది
నీతి బోధ చేసేది
శ్రేష్టమైన స్నేహమే
జీవితాల్లో వరమే
అనురాగం పంచేది
కన్నీటిని తుడిచిది
సాటిలేని స్నేహమే
బలిష్టమైన దుర్గమే
ఉల్లాసం నింపేది
ఉజ్జీవం తెచ్చేది
మచ్చ లేని స్నేహమే
అమృతంలా మధురమే

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# నోటిఫికేషన్ లేకుండా నియమించిన కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించడంపై పునరాలోచించాలి

**రూల్ ఆఫ్ రిజర్వేషన్, సమాన అవకాశాలు పరిరక్షించాలి.**
**నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్**

**అమరావతి:ఆగస్టు 4** :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గతంలో విద్యా అవసరాల మేరకు ఎలాంటి బహిరంగ నియామక నోటిఫికేషన్, పోటీ ఎంపిక ప్రక్రియ లేకుండా, కళాశాలల ప్రిన్సిపాళ్ల స్థాయిలో తాత్కాలికంగా నియమించబడిన కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించే ప్రతిపాదనపై ప్రభుత్వం పునరాలోచించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాస రావు కోరారు. లెక్చరర్ స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు సాధారణంగా బహిరంగ నోటిఫికేషన్, అర్హతలు, మెరిట్ ఆధారిత పోటీ ఎంపిక మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్కు అనుగుణంగా భర్తీ చేయాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. అయితే, గతంలో తాత్కాలిక అవసరాల కోసం ప్రిన్సిపాల్ స్థాయిలో చేపట్టిన కాంట్రాక్ట్ నియామకాలను నేరుగా క్రమబద్ధీకరించడం వల్ల, ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది అర్హులైన అభ్యర్థులకు సమాన అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 16 ప్రభుత్వ ఉద్యోగాల్లో సమానత్వం, సమాన అవకాశాలను హామీ ఇస్తున్న నేపథ్యంలో, బహిరంగ పోటీ నియామక ప్రక్రియ లేకుండా జరిగిన నియామకాలను క్రమబద్ధీకరించే అంశాన్ని ప్రభుత్వం సమగ్రంగా న్యాయపరంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత, మెరిట్, రిజర్వేషన్ మరియు పారదర్శక నియామక ప్రక్రియకు అవకాశం కల్పించకుండా క్రమబద్ధీకరణ చేపడితే, అనర్హులకు అవకాశం కల్పించి అర్హుల అవకాశాలను కాలరాసే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి, కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు ముందు వారి నియామకాల సమయంలో నోటిఫికేషన్ జారీ చేశారా, పోటీ ఎంపిక జరిగిందా, మెరిట్ పాటించారా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేశారా, నియామక నిబంధనలు పాటించారా అనే అంశాలపై ఉన్నతస్థాయి కమిటీతో సమగ్ర పరిశీలన చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కి తమ సంఘం తరపున వినతిపత్రం సమర్పించి, రాజ్యాంగబద్ధమైన సమాన అవకాశాలు, మెరిట్ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ను పరిరక్షించే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## మంత్రి వ్యాఖ్యలు సమంజసమే... కానీ ఫుడ్ సేఫ్టీ తనిఖీలు ఎక్కడ?



**మచిలీపట్నం ఆగస్టు 4** :(వార్తా ప్రభ ప్రతినిధి)టిటి వ్యాక్సిన్ అనంతరం అస్వస్థతకు గురై మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం వారంతా కోలుకుంటున్నారని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో 750 మందికి, మచిలీపట్నంలో 140 మందికి టిటి వ్యాక్సిన్ ఇచ్చారు. వారిలో ఎనిమిది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. వ్యాక్సిన్ అనంతరం వారు చికెన్ బిర్యానీ తిన్నట్లు సమాచారం ఉందని, బయట ఆహారం తీసుకోవడం వల్లే అస్వస్థతకు గురై ఉండే అవకాశం ఉందని ప్రాథమికంగా భావిస్తున్నామని చెప్పారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత వాస్తవాలు వెల్లడవుతాయని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినట్లు నిర్ధారణ అయితే మాత్రం కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే హోటళ్లలో నాణ్యతా ప్రమాణాలను అధికారులు కచ్చితంగా పరిశీలించాలని, ప్రజలు కూడా బయట ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజారోగ్య పరిరక్షణ కోణంలో సమంజసంగానే కనిపిస్తున్నప్పటికీ, మచిలీపట్నం నియోజకవర్గంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎంతవరకు సమర్థవంతంగా జరుగుతున్నాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి ఆహార విక్రయ కేంద్రాలపై విస్తృత తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఆహార విషబాధ ఘటనలు జరిగిన తర్వాత మాత్రమే ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించడం పరిపాటిగా మారిందనే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మచిలీపట్నం నగరంలోని అన్ని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, బేకరీలు, ఆహార విక్రయ సంస్థలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఆహార విక్రయ కేంద్రాలన్నింటికీ తప్పనిసరిగా FSSAI లైసెన్స్, మున్సిపల్ అనుమతులు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. కల్తీ ఆహారం విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తేనే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అభిప్రాయపడుతున్నారు.

## షేక్ బాజీ సాహెబ్ ఉర్దూ ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి చర్యలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4** :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యాధరపురంలోని ,షేక్ బాజీ సాహెబ్ మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.. మంగళవారం కూటమి నేతలతో కలిసి పాఠశాలను పరిశీలించారు. తమ బడిలో ప్రధాన సమస్యలైన తాగునీరు, విద్యుత్ లైన్ల రిపేర్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ తాహెరా జమీల్ ప్రత్తిపాటి శ్రీధర్ కు తెలిపారు..ఎమ్మెల్యే సుజనా చౌదరి పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని త్వరలో అంచనా రూపొందించి పాఠశాల అభివృద్ధి కోసం చేయవలసిన ప్రధాన పనులను ప్రారంభిస్తారని అన్నారు..కూటమి నేతలు ఏలూరి సాయి శరత్, బొల్లేపల్లి కోటేశ్వరరావు సుజనా మిత్రా కోఆర్డినేటర్ నర్మద పాల్గొన్నారు..

## దళిత వాడలో ఎంపీ కేశినేని శివనాద్( చిన్ని) జన్మదినవేడుకలు.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 4( వార్త ప్రభ ):** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని )జన్మదిన వేడుకలు పెనుగంచిప్రోలు పడమట బజారు దళితవాడలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెనుగంచిప్రోలు కస్టర్ ఇంచార్జ్ శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం చైర్మన్ గా నియమితులు అయిన చుంచు రమేష్ కేక్ కట్ చేసి ఎంపీ చిన్నికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోతు రమేష్, బీసీ నాయకులు కంభం చిరంజీవి, చింతల పాండవులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భావితరాలకు హరితభారతం

● అమ్మ పేరుతో ఒక మొక్క'కు ఎన్‌సీసీ శ్రీకారం. ● కెబిఎన్ కళాశాలలో ఘనంగా "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ● ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపు ● పర్యావరణ పరిరక్షణపై ఎన్‌సీసీ క్యాడెట్లకు అవగాహన కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4:**(వార్తా ప్రభ ప్రతినిధి)భావితరాలకు హరిత భారతాన్ని అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి పిలుపునిచ్చారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలలోని 93వ కంపెనీ, 17 ఆంధ్ర బెటాలియన్ జాతీయ క్యాడెట్ దళం (ఎన్‌సీసీ) ఆధ్వర్యంలో మంగళవారం కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన "ఏక్ పెడ్ మా కే నామ్" (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పారిశ్రామిక ఉద్గారాలు, ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, దీని ప్రభావంగా వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. 17 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జి.సి. పాండే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే శాశ్వత పరిష్కారమని అన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ప్రతి క్యాడెట్ చైతన్యవంతుడిగా మారాలని, సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. 93వ కంపెనీ అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ కె.పీ.టి. విజయభాస్కర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమం ముగింపులో ప్రతి క్యాడెట్ తాను నాటిన మొక్కను సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 17 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ సుబేదార్ భూపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్. రమేష్, డా. ఎం. వెంకటేశ్వరరావు, ఐక్యూఏసీ సమన్వయకర్త షమీమ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోలకే పరిమితమైన భారతీయ జనతా పార్టీ

● కార్యకర్తల సమస్యలు పట్టించుకోని చేజర్ల బిజెపి ముఖ్య నాయకులు ● పార్టీలో కనీసం గ్రామ కమిటీలు కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం ● కార్యకర్తల్లో పూర్తిగా అసహనం ఉంది... బిజెపి సీనియర్ నాయకులు కుంకు బాలయ్య నాయుడు ఆవేదన



**చేజర్ల ఆగస్టు 04 (వార్తాప్రభ)**చేజర్ల మండలంలోని భారతీయ జనతా పార్టీ నిర్వహించే పలు కార్యక్రమాలకు ఇటీవల కొన్ని నెలల నుండి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంకు బాలయ్య నాయుడు పలు భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఎంతోకాలంగా భారతీయ జనతా పార్టీకి సేవ చేసి చేజర్ల మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన పలు కార్యక్రమాలకు హాజరు కాకపోవడంతో పార్టీ వర్గాల్లో కొంతమంది గ్రామ నేతలు భారతీయ జనతా పార్టీ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అయిన బాలయ్య నాయుడుని ఫోన్ లో సంభాషించగా గతంలో చేజర్ల మండలంలో భారతీయ జనతా పార్టీని దశదిశ మార్చి ఎన్నో కమిటీలను తయారు చేసి ఎంతోమంది కార్యకర్తలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి నేను చాలా కృషి చేశానని ఇటీవల కొంతమంది పార్టీలో పెద్దలు అనుకుంటున్న వారు ఏ కార్యక్రమం జరిగిన తెలియపరచడం లేదని పదవులు తీసుకున్న వారు పార్టీలోని కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో పదవులకే పరిమితమైన భారతీయ జనతా పార్టీలోని ముఖ్య నాయకుల తీరుని ఖండించానని ఆయన తెలిపారు. పార్టీలోని క్యాడర్ మొత్తం కుంకు బాలయ్య నాయుడుతో అనేక సమస్యలపై మొరపెట్టుకుంటున్నారని కానీ పార్టీలోని పదవులలో ఉన్న కొంతమంది వ్యక్తులు వారి కార్యకర్తల సమస్యలను పట్టించుకోకుండా వారి ప్రయోజనాలు కోసం తారస పడటం చూస్తుంటే బిజెపి పార్టీ చేజర్ల మండలంలో పూర్తిగా బలహీన పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోటోలకే పరిమితమైన బిజెపి పార్టీ ముందు ముందు పార్టీ బలోపేతానికి ఏ విధంగా ముందుకు వెళుతుందో చూడాలని ఆయన తెలిపారు. మండలంలో ఇంతవరకు బిజెపి గ్రామ కమిటీలు వేసుకోలేని పరిస్థితులో చేజర్ల భారతీయ జనతా పార్టీ ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇంజనీరింగ్ లో ప్రతిభ కనపరుస్తున్న చైతన్యను అభినందించిన న్యాయవాది గొల గాన అప్పారావు





**వైజాగ్:ఆగస్టు 4** :(వార్తా ప్రభ ప్రతినిధి) ఇంజనీరింగ్ విద్యలో అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తనయుడు చైతన్యను న్యాయవాదులు అభినందించారు. ఈ సందర్భంగా "గొలగాన లా చాంబర్స్" తరపున "లాప్టాప్"ను ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది, సేవాత్పరులు గొలగాన అప్పారావు యాదవ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు దుర్గా భవాని యాదవ్, గారి రామక్రిష్ణ యాదవ్, జోగ శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో యాదవులపై వరుస దాడులు అత్యంత దురదృష్టకరం

**-మాజీ గ్రంథాలయ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్**

**విజయవాడ, ఆగస్టు 4** :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యాదవ సమాజానికి చెందిన అమాయకులపై వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు యాదవ సమాజాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నాయని ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్ తీవ్రంగా ఖండించారు..ఇటీవల మాజీ మంత్రి అప్పలరాజు కుమారుడి బైక్ ప్రమాదంలో ఒక అమాయక యాదవ సోదరుడు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనను యాదవ సమాజం ఇంకా మరువకముందే,తాజాగావైయస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యే విరూపాక్ష చేసిన దాడిలో అనంతపురం జిల్లా, చిప్పగిరి మండలం, సంగాల గ్రామానికి చెందిన బినక్కలదొడ్డి శంకర్ యాదవ్ తీవ్రంగా గాయపడిన ఘటన మరోసారి యాదవ సమాజాన్ని కలచివేసిందన్నారు. యాదవులు శాంతిని కోరుకునే సమాజమె నప్పటికీ, వరుసగా యాదవులే లక్ష్యంగా మారుతున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యాదవులపై జరుగుతున్న ప్రతి అన్యాయాన్ని యాదవ సమాజం ఎంతో బాధతో గమనిస్తోందని పేర్కొన్నారు..చట్టాన్ని ఎవరైనా తమ చేతుల్లోకి తీసుకోవడం సమర్థనీయం కాదని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు నిష్పాక్షికంగా విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రొండి కృష్ణా యాదవ్ కోరారు.



## తల్లిపాలే చిన్నారులకు ఆరోగ్యం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**తల్లిపాలే బిడ్డ కు ఆరోగ్యకరమని అన్నారు ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి. మైలవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలో అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం అత్యంత ఆరోగ్యకరమని అన్నారు. తల్లిపాల వలన ఎలాంటి అనారోగ్యాలు రావని, డబ్బా పాలవలన పిల్లలకు అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్మురు గోపాలరావు, పత్రి లేపాక్షి పత్రి చలపతి, కో- ఆర్డినేటర్ దివ్య అంగన్వాడీ టీచర్లు రబ్బాని రజిని మహాలక్ష్మి పాల్గొన్నారు.

## తల్లి పాలే పిల్లలకు బలం

**నిమ్రా ఫార్మసీ విద్యార్థుల అవగాహన కార్యక్రమం**




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి):**తల్లిపాలే చిన్నారులకు బలమని, పుట్టిన వెంటనే తల్లిపాలను పిల్లలకు అందించాలని అవగాహన కల్పించారు ఫార్మసీ విద్యార్థులు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నంలో అంగన్వాడి టీచర్ షేక్ హసీనా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్రా ఫార్మసీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని తల్లిపాల యొక్క ఆవశ్యకతను గర్భవతులు మరియు బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గోపి, ఫార్మసీ కళాశాల విద్యార్థులు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

**ఉలవపల్లి చిత్తలూరులో తల్లిపాలు వారోత్సవాలు**





**చేజర్ల ఆగస్టు 04 (వార్తాప్రభ)** తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా మండలంలోని ఉలవపల్లి చిత్తలూరు గ్రామాల నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులందరినీ సమావేశపరిచి తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు త్రాగించాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తాయని తల్లులందరికీ తెలియజేయడం జరిగింది. అలాగే బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇస్తూ ఏడవ నెల నుండి అనుబంధ ఆహారం మొదలు పెట్టవచ్చునని తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలి కాబట్టి తల్లి మంచి పోషకాహారం తీసుకొని భాగంగా ఆకుకూరలు క్యారెట్ పాలు గుడ్లు కాయకూరలు మునగాకు లాంటివి ఎక్కువగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం.పద్మ పాల్గొని తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4** :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' కు విశేష స్పందన లభిస్తోంది. ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ ఉమ్మడి (చంటి) కూటమి నేతలు పీ వీ చిన సుబ్బయ్య, నాగోతి రామారావు, బొమ్ము రాంబాబు, తారిఖ్ అజీజ్, దుర్గా ప్రసాద్, బెన్నా భక్తుల సోమేశ్వరరావు , ఏలూరి సాయి శరత్,కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వైద్య సహాయం, రేషన్ కార్డులు, గురించి ప్రజలు వినతులు అందజేశారు..చాలా వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, మిగిలిన వాటిని సంబంధిత శాఖల ద్వారా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజా దర్బార్ల ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని 54 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు తారిక్ అజీజ్, జనసేన పార్టీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ అన్నారు.

# గొల్లపల్లిలో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం

**రెండేళ్ల అభివృద్ధి సంక్షేమంపై ప్రజలకు వివరిస్తున్న.. ఉడతా హాజరత్తయ్య**



**చేజర్ల ఆగష్టు 04 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో గొల్లపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు వివరించి వారి సలహాలు సూచనలు తీసుకుని మెరుగైన పాలన అందించటానికి ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకం. ఈ కార్యక్రమంలో 24ఎల్ సోమశిల కాలువ అధ్యక్షుడు ఉడతా హాజరత్తయ్య మరియు గ్రామటిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీ బియ్యం విక్రయాలు స్వాగతించదగ్గవి: కర్లపాటి




**జగ్గయ్యపేట ఆగష్టు 4 (వార్తప్రభ)**రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ధరకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం వినియోగదారులకు, ముఖ్యంగా పేద కుటుంబాలకు ఉపయుక్తమైన చర్య అని క్యాప్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇతర నిత్యావసర వస్తువులను కూడా అందుబాటు ధరల్లో అందించే చర్యలు తీసుకోవడం, ప్రత్యేక విక్రయ కేంద్రాల్లో సరుకుల లభ్యతను నిరంతరం పర్యవేక్షించడం అవసరమని సూచించారు. అలాగే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు కొనసాగించి, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ




**జగ్గయ్యపేట ఆగష్టు 4 (వార్తప్రభ)** వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. హరిప్రసాద్ , మెడికల్ ఆఫీసర్ జగ్గయ్యపేట జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, ప్రతి తల్లి తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ ర్యాలీలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్, జగ్గయ్యపేట విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీ సంరక్షణ, ప్రసవానంతర తల్లి-శిశు ఆరోగ్యం, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ఆకర్షణీయమైన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ డా. బుస్సా సురేష్ పాల్గొని, సమాజంలో తల్లిపాలపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచే ఇటువంటి కార్యక్రమాలను కళాశాల తరచూ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ గా చుంచు రమేష్



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 4( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పాలక మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బోర్డు చైర్మన్ గా చెంచు రమేష్ ని నియమించింది. సభ్యులుగా 14 మందితో పాలకమండలిని ఏర్పాటు చేశారు. త్వరలో పాలక వర్గం ప్రమాణ స్వీకారం కు అధికారులు సిద్ధం చేస్తున్నారు.

## జగ్గయ్యపేట పట్టణంలోని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 4 (వార్తప్రభ)** పట్టణంలోని 58వ బూత్ మసీదు సెంటర్ పరిధిలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక భద్రత, పెన్షన్లు, రైతు సంక్షేమం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేర్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సూచనలను స్వీకరిస్తూ మరింత మెరుగైన పాలన అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గంలో గత రెండేళ్లుగా రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్యా, వైద్య రంగాల బలోపేతం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత కోసం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకువచ్చాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వివరించారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ లు గొట్టే నాగరాజు, దువ్వల రామకృష్ణ, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అక్బర్, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మదార్ సాహెబ్, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఉమ్మర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మొగిలి సైదులు, ముళ్ళపూడి అప్పారావు, మాజీ కౌన్సిలర్ షేక్ ఖాసిం, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, కావేటి కృష్ణ, గంజనబోయిన శ్రీను, కుంభ కోటి, షేక్ మాఫియా, షేక్ మన్సూర్, షేక్ బాలే బాబు, షేక్ బిలాల్, సయ్యద్ అబూ బకర్, ఇలియాస్ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్షిప్ సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 04(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం ఎల్వీఆర్సి కళాశాల లో జరిగిన అమరావతి చాంపియన్షిప్ అథ్లెటిక్స్ పోటీలలో ఇబ్రహీంపట్నం సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అనేక విభాగాల్లో విజేతలుగా నిలిచారు. విద్యార్థులు అండర్-17 రిలే, హైజంప్, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, షాట్ పుట్ విభాగాల్లో అద్భుత ప్రదర్శన - కనబరిచి, తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. అండర్-17 బాలికల షాటపుట్ పోటీలో ఎన్. సిరి వెన్నెల ప్రథమ స్థానం, కె. లక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. అండర్-17 బాలుర జావెలిన్ త్రోలో ఎన్. ప్రేమ్ కుమార్ ద్వితీయ స్థానం సాధించగా, అండర్-17 బాలికల జావెలిన్ త్రోలో బి. నిర్మల తేజ ప్రథమ స్థానం దక్కించుకున్నారు. అండర్-17 బాలుర హైజంప్ లో ఓ. కుసుమ మనోహర్ ప్రథమ స్థానం, బాలికల హైజంప్ కె లక్ష్మి ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజేతలను ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, పిటి వి కుమార్ అభినందించారు.

# పెద్దిని రాములమ్మ అంత్యక్రియలలో పాల్గొన్న బి.సి.నేత భేరి



**వికారాబాద్, ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్ మంగళ వారం మేనత్త పెద్దిని రాములమ్మ అంత్యక్రియలలో పాల్గొన్నారు. పూడూరు మండలం సిరిగాయపల్లి గ్రామంలో పెద్దిని రాములమ్మ సోమవారం స్వర్గస్తులైనారు. ఈమె బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ మేనత్త. ఆమె బేరి వంశంలో ఆఖరి మేనత్త. ఆమె మరణం చాలా బాధాకరమని బేరి రామచందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె బంధాలకు బంధుత్వాలకు విలువలను ఇచ్చే గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆమె మృతి పెద్దిని మరియు భేరి వారి కుటుంబాలకు తీరని లోటు అని రామచందర్ యాదవ్ గుర్తు చేస్తూ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భవంతున్ని వేడుకున్నారు. పెద్దిని రాములమ్మ కుమారులైన పెద్దిని నర్సింలు, పెద్దిని సీతారాములు లని ఓదార్చి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా భేరి ఆంజనేయులు యాదవ్ మరియు భేరి కృష్ణ భేరి రఘు రాములు కూడా అంత్యక్రియలో పాల్గొన్నారు. పెద్దిని రాములమ్మ భేరి వారి



కుటుంబానికి ఆడపడుచు కావడంతో భేరి వారి కుటుంబ సభ్యులు మరియు బీసీ లిబరేషన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు రామ్ గోపాల్, సిరిగాయపల్లి సర్పంచ్ అంబటి రాజు, మాజీ సర్పంచ్ దాసు, భేరి ఆంజనేయులు, భేరి మహేందర్, భేరి అనంతయ్య, భేరి కృష్ణ, భేరి వెంకటయ్య, భేరి శ్రీను, భేరి మాసయ్య యాదవ్, గొర్ల లక్ష్మయ్య యాదవ్, గంగాల తిరుమలయ్య, సత్యనారాయణ యాదవ్, రవి యాదవ్, దాస్ యాదవ్ మరియు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యుల మధ్య అంత్యక్రియలు ముగించారు.

# తల్లిపాలు పుట్టిన బిడ్డకు అమృత తుల్యమైనది..- సిడిపిఓ సముద్రవేణి.

**కృత్తివెన్ను ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డకు అమృతం వంటిదని సిడిపిఓ సముద్రవేణి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను పల్లిపాలెం 1 అంగన్వాడి సెంటర్ నందు మంగళవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఝాన్సీ లక్ష్మీ రాణి మాట్లాడుతూ ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు జరుగుతాయని మండలంలోని ప్రతి అంగన్వాడి సెంటర్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం వలన పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, పుట్టిన మొదటి ఆరు నెలలపాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూపర్వైజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రాజరాజేశ్వరి, లక్ష్మి, కృష్ణవేణి మరియు గర్భిణీలు, బాలింతలు




పాల్గొన్నారు...

# ర్యాగింగ్, సైబర్ నేరాలు విద్యార్థులకు అవగాహన



**మైలవరం ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మైలవరం పట్టణ పోలీసుల సహకారంతో ర్యాగింగ్, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా గ్రామీణ శాంతిభద్రతల ఉప పోలీసు కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ పరిపాలనా విభాగం ఉప పోలీసు కమిషనర్ కె.జి.వి.సరిత, సహాయ పోలీసు కమిషనర్ పి.రామచంద్రరావు, మైలవరం సీఐ కె.కిషోర్‌బాబు, ఎస్సై కె.సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.జి.వి.సరిత మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మొదటి సంవత్సరం విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ర్యాగింగ్ లో పాల్గొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉత్తమ విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే ఎదురయ్యే పరిణామాలు, చట్టంలోని వివిధ నిబంధనల ప్రకారం విధించే శిక్షలను వివరించారు. పి.రామచంద్రరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాల పై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మైలవరం సీఐ కె.కిషోర్‌బాబు, ఎస్సై కె.సుధాకర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రత లేని దరఖాస్తులను వినియోగించడం, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని, చిత్రాల ను అధికంగా పంచుకోవడం వల్ల సైబర్ నేరగాళ్ల బారినపడే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సందేశాలు, లింకులు, దరఖాస్తులకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్‌ను విచక్షణతో వినియోగించకపోతే అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జి.కొండూరు ఎస్సై ఆర్.గిరిజామణి, రెడ్డిగూడెం ఎస్సై ఎస్.శ్రీను, జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివహరిప్రసాద్, ఎస్.ఉమామహేశ్వరరెడ్డి, ఈగల్ క్లబ్ సమన్వయకర్త శీలం శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల ర్యాగింగ్ నిరోధక సమన్వయకర్త లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పంపిణీ



**మర్రిపాడు ఆగస్టు 04 (వార్తాప్రభ)** చుంచులూరు ఉన్నత పాఠశాల నందు గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ఐదు స్థానాలు స్థానాలు సాధించిన విక్రాంత్ సునీత నరేష్ రామ్ చరణ్ ప్రసన్న కుమార్ లకు గ్రామానికి కీ.శే.వేమన ఓబయ్య,జయ రత్నమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యామ్ ప్రసాద్ సురేష్ కృష్ణ కిషోర్ లు పది వేలు ఏడు వేలు ఐదు వేలు నాలుగు వేలా ఐదు వందలు మూడు వేల ఐదు వందలు వంతున మొత్తం 30 వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు మెమెంటోలు అందజేశారు. పాఠశాల విద్యార్థులందరికీ రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని దాతల ప్రోత్సాహంతో విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు పోటీ తత్వాన్ని పెంచేందుకు దాతలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ ఉపాధ్యాయులు వెంకట రమణయ్య పెంచలరావు మల్లికార్జున స్వామి బాలాజీ తిరుపాలు రహీమ ప్రసాద్ రాఘవేంద్ర రాజేంద్రకుమార్ శ్రీనివాసులు సునీత సీ.ఆర్ ఎంటీ.కస్తూరయ్య నాగరాజు పల్లి రాజా గ్రామస్తులు తల్లిదండ్రులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఆగస్టు 6 నుండి పాదయాత్రలు: సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలను నిరసిస్తూ సీపీఐ పిలుపునిచ్చిన “బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి”ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. లెనిన్ భవనంలో మాజీ కార్పొరేటర్ కొరగంజి దుర్గంబ అధ్యక్షతన జరిగిన 37, 53 డివిజన్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.?గత దశాబ్ద కాలంలో మోదీ ప్రభుత్వం నిత్యావసరాలు, వంటగ్యాస్, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారాలు మోపిందని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారం పంటలకు మద్దతు ధర (ఎమ్ ఎస్ పి) చట్టబద్ధత కల్పించడంలో కేంద్రం విఫలమైందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని, మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.?ఈ పోరాటంలో భాగంగా ఆగస్టు 6 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రచార పాదయాత్రలు, ఆగస్టు 17 నుండి 28 వరకు ప్రజాసంఘాల ఆందోళనలు, సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ‘చలో ఢిల్లీ’ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.?ఈ సమావేశంలో సీపీఐ నాయకులు కొట్టు రమణారావు, లంకా గోవిందరాజులు, బంక ఝాన్సీ లక్ష్మి, రాయన గురునాథం, రాచకుల శ్రీనివాసరావు, సిహెచ్. మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు అమృతంతో సమానం



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 4( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా. చిల్లకల్లు ప్రాజెక్ట్ సీడీపీఓ సత్యవతి ఆదేశాల మేరకు మంగళవారం పెనుగంచిప్రోలు. 1, వ అంగన్వాడీ కేంద్రం నందు తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో తల్లి పాలు యొక్క ప్రాముఖ్యతను , బిడ్డ పుట్టిన అరగంట లోపు ముర్రుపాలు బిడ్డకి పట్టించాలి. ముర్రుపాలలో కొలస్ట్రం అనే పోషకపదార్థం ఉంటుంది. బిడ్డకు వ్యాధినిరోధక తని పెంచుతుంది. బిడ్డకి ఆరునెలలు నిండేంతవరకు తల్లిపాలు పట్టించాలి. తల్లిపాలు అమృతంతో సమానం అని గర్భవతులకు బాలింతలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, 7o3 తల్లులు, ప్రీ స్కూల్ తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, పాల్గొన్నారు...

# గ్రామాల అభివృద్ధి కీ అధికారులు సహకరించగలరు....

**ఎంపిపి మార్కపూండి**



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 4 ( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగినది, ఈ సమావేశం లో మొదటగా లింగగూడెం గ్రామం ఎంపీటీసీ సభ్యులు బరిగల వెంకటరామయ్య మృతికి సంతాప సూచకంగా సభ మౌనం పాటించడమైనది , సభలో వెంకట్రామయ్యా గురించి ఎంపీపీ మార్కపూండి గాంధీ, వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరరావు (వాసు),ఎంపిడిఓ జి. శ్రీను మాట్లాడినారు. తదుపరి సర్వ సభ్య సమావేశం కొనసాగించడమైనది. సమావేశంలో ఎంపీపీ గాంధీ శాఖల వారిగా రివ్యూ చేసి అందరూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించగలరని కోరడమైనది, ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు( వాసు) ఎంపిడిఓ శ్రీమతి జి.శ్రీను మరియు ఏ ఓ సిద్దా రెడ్డి మండల స్థాయి అధికారులు , పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు,

## మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మే–రకు మండలి వెంకట కృష్ణారావు జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 4వ తేదీన రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఈ రోజు ఉదయం గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వారి సేవా స్ఫూర్తి, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి. యేసుబాబు, మేనేజర్ బి. నిర్మల కుమారి, అకౌంట్స్ ఆఫీసర్ రేమల్లి జోజి మరియు గుడివాడ పురపాలక సంఘ సిబ్బంది పాల్గొని మండలి వెంకట కృష్ణారావుకి ఘన నివాళులర్పించారు.

**శాఖా గ్రంధాలయం చౌటపల్లి నందు.. :** మండల పరిధిలోని శాఖా గ్రంధాలయం చౌటపల్లి నందు మండలి వెంకటకృష్ణారావు జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అట్లూరు లక్ష్మణరావు, పాఠకులు అలాగే గ్రంథాలయ నిర్వాహకుడు జీ రత్న చంద్ర, స్వీపర్ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డుదారులకు తక్కువ ధరకే క్వాలిటీ బియ్యం..

### శ్రీ కనకమహాలక్ష్మి రైస్ మిల్ నందు కౌంటర్ ఏర్పాటు.



**కోడూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** తెల్ల రేషన్ కార్డుదారులకు తక్కువ ధరకే సూపర్ ఫైన్ బీపీటీ క్వాలిటీ బియ్యం విక్రయించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుటిందని కోడూరు మండల తహసిల్దార్ కే వి పూర్ణ చంద్రరావు తెలిపారు. పౌర సరఫరాల శాఖ ఆదేశాలతో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం కోడూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి మిని మోడరన్ రైస్ మిల్ నందు సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యం విక్రయ కౌంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కౌంటర్ ద్వారా బీపీటీ స్టీమ్ బియ్యం కిలో రూ. 52 బీపీటీ రా–రైస్ కిలో రూ. 50 అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్క రైస్ కార్డుకు ఒక నెలకు 10 కేజీలు బియ్యం ఇవ్వబడతాయని,తెల్లరేషన్ కార్డుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాసరావు,కోడూరు రైస్ మిల్లర్లు తోట శేషగిరిరావు,పవన్ కుమార్, అన్నం శివ శంకర్, పరిశే భిక్షాలు,అన్నం శ్రీధర్,పాదాల రమేష్,అన్నం కిషోర్ పాల్గొన్నారు.

## లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ లో మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు



**కోడూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (PACS) నందు మంగళవారం మండలి వెంకటకృష్ణారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పిఎసిఎస్ చైర్ పర్సన్ కోట సుబ్బారావు పూల మాలలు వేసి నివాళులు అర్పించిచారుమాలలు ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గ, సీఈఓ పులిగడ్డ శాంతి స్వరూప్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విధానంలో చేపల పెంపకంపై అవగాహనా సదస్సు..





**మోపిదేవి: అవనిగడ్డ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** మోపిదేవి మండలం బోడ గుంట గ్రామంలో మత్స్య సహకార సంఘ సభ్యులకు శాస్త్రీయ విధానం లో మంచినీటి చేపల పెంపక పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు .మంగళవారం కేంద్రీయ మంచినీటి జీవపాలనా సంస్థ ప్రాంతీయ పరిశోదన కేంద్రం విజయవాడ ఆఫీసర్ ఇంచార్జ్ మరియు సేనియర్ సైంటిస్టు డా రమేష్ రాథోడ్ , సైంటిస్టు డా సనీత ససేంద్రీయన్ ముఖ్య అతిధులుగా హాజరై రైతులకి అవగాహన కల్పించారు . చల్లపల్లి మత్స్య శాఖ సహాయ పర్యవేక్షకులు ఫైజుద్దీన్ ప్రసంగిస్తూ ఎలనినో ప్రభావం వల్ల చేపల పెంపకం లో ఎదురవబోయే పరిస్థితులు ,వాటిని అధిగమించటానికి గల మేలుకువలను రైతులకి సూచించినారు. మారుతున్న వాతావం–ణ మార్పులకు అనుగుణంగా అదునాథనా పద్ధతులను అవలంబించి మంచి నీటి చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక మత్స్య సంఘ సభ్యులకు అవసరమైనటువంటి మత్స్య సాగు ఉత్పాదకాలు లాగుడు వల , అగ్రి సున్నం – 120 కేజీలు , 100 కేజీల కాటలు – 2 , శానిటైజర్ – 10 లి సుమారు రూ 75.000/– విలువైన ఉత్పాదకాలు 100 శాతం రాయితీ తో అందించారు. ఉపకరణాలు నూరుశాతం సబ్సిడీపై అందించిన సందర్భంగా సంఘ అధ్యక్షులు తెల్ల అనిల్ కుమార్ సంఘ స్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. మత్స్య శాఖ సిబ్బంది నరేంద్ర కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# పనిచేసే ప్రభుత్వమంటే కూటమి ప్రభుత్వమే.. ఎమ్మెల్యే రాము

● గుడివాడ రైతు బజార్‌లో తక్కువ ధరల బియ్యం కౌంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే..



**గుడివాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ప్రజలకు మంచి జరుగుతుందంటే కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పేద వర్గాలకు మేలు చేసేందుకు ఏర్పాటుచేసిన తక్కువ ధరకు బియ్యం విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ రైతు బజార్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తగ్గింపు ధరల బియ్యం విక్రయ ప్రత్యేక కౌంటర్లను ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలుదారులకు బియ్యం అందించి విక్రయాలను ఎమ్మెల్యే రాము లాంఛనంగా ప్రారంభి, బియ్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారనీ, వారి సహకారంతో గుడివాడలో అనేక మార్పులు వచ్చాయన్నారు. మనం ఉన్న గుడివాడ రైతు బజార్ గతంలో వర్షం వస్తే నీళ్లలో కూరగాయలు అమ్మేవారు. ఇప్పుడు ఎంత మారిందో కళ్లారా చూడవచ్చనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ తాసిల్దార్ ప్రసాద్, పిడిఎఫ్ డి.టీ విజయలక్ష్మి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, రైతు బజార్ ఈవో ఓగిరాల శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, రామిదేని వేణు, షేక్ జానీ, దేవరపల్లి కోటి, దారపురెడ్డి మనీశ్వరరావు, రఫీ, వంగపండు ఆదినారాయణ, గొర్ల శ్రీలక్ష్మి, సిరిపురపు తులసీరాణి, యార్లగడ్డ సుధా రాణి, కంచర్ల సుధాకర్, అందుగుల ఏసు పాదం ,ఇమ్మానుయేలు, వసంతవాడ దుర్గారావు, అడుసుమిల్లి శ్రీనివాస్, కోడూరు ప్రభు, సయ్యద్ ముస్వర్, షేక్ సర్కార్, అల్లాడ శ్రీనివాస్, జనసేన నాయకులు గుండు వెంకట్రావు, ఇంటరూ గజేంద్ర, కొదమల గంగాధర్, షేక్ నాగూర్ భాష, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరయ్య చౌదరి, గుడివాడ అధ్యక్షులు టీవీఎస్ ప్రసాద్, జి నరసింహారావు, జి రామకృష్ణ, ఎస్ జగ్గారావు, బి కృష్ణమోహన్రావు, సిహెచ్ కృష్ణ ప్రసాద్, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పార్వతీ అమ్మవార్లకు ఆషాడమాస సారె సమర్పణ



**గుడివాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకర్ పురంలో వేంచేసి ఉన్న ఈ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానంలో శ్రీ పార్వతీ అమ్మవారికి, ఉపాలయంలో వేంచేసి ఉన్న అమ్మవార్లకు మాతృశ్రీ మండలి పద్మావతి భజన మండలి సభ్యులు ఆషాడ మాసం సందర్భంగా మేళతాళములతో అంగరంగ వైభవోపేతముగా గొప్ప ఊరేగింపుగా ఆషాడం సారెను అమ్మవారికి సమర్పించారు. ఈ క్రమంలో ఆలయ అర్చక స్వామి లంక గిరి చంద్ర, గూడూరు రాజేష్ శర్మ లు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శిరిడి సాయిబాబా వారి మందిరంలో సాయిబాబా వారికి మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు నూతన వస్త్రములను బహుకరించియ–న్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్, కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మహిళా భక్తులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు కోడూరు నాగేశ్వరరావు, చింతపల్లి విజయలక్ష్మి, నూకల లక్ష్మి శివ జ్యోతి, సంకుల సత్య తులసి దుర్గాంబ లు సారథ్యం వహించారు. వెంకటరత్నం త్రిపుర సుందరి ముఖ్య దాతగా వ్యవహరించారు. మాతృశ్రీ మండలి, దాస ఆంజనేయ భజన మండలి, అయోధ్య రామ భజన మండలి, భక్తుల సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు జిల్లా సుధారాణి, ఉండ్రాపూడి ఈవో సతీమణి గజలక్ష్మి, వనిత విదర్భపురి అధ్యక్షురాలు వేముల ఆనసూయ, కటకం శ్రీ మహాలక్ష్మి, పోకూరి రాజేశ్వరి, కొత్త జ్యోతికుమారి, రవ్వా శాంతి, గోళ్ళ మధులత, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలి వెంకటకృష్ణారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా

● కానుమోలు పంచాయతీ కార్యాలయంలో నివాళులర్పించిన అధికారులు, సిబ్బంది



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** దివిసీమ గాంధీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు 101వ జయంతి వేడుకలను బాపులపాడు మండలం కానుమోలు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బి. సుభాష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు కలిసి మండలి వెంకటకృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బి. సుభాష్ కుమార్ మాట్లాడుతూ, భాష కోసం, జాతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మండలి వెంకటకృష్ణారావు అని కొనియాడారు. దివిసీమ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. 1957లో ఎంపీగా ఎన్నికైన మండలి వెంకటకృష్ణారావు దివిసీమ ప్రాంతానికి విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాల కల్పనతో పాటు కోడూరుకు రహదారి, మున్సిఫ్ కోర్టు, ఎదురుమొండి పంపింగ్ స్కీం, అవనిగడ్డలో ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. అవనిగడ్డలో ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వందలాది మందికి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించేలా కృషి చేశారని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిగా పరీక్షల్లో కాపీ సంస్కృతిని అరికట్టే సంస్కరణలు తీసుకువచ్చిన తొలి మంత్రి మండలి వెంకటకృష్ణారావేనని, ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను స్వయంగా సందర్శించిన ఏకైక విద్యాశాఖ మంత్రి కూడా ఆయనేనని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురుపూజోత్సవంగా ప్రకటించడం, తెలుగు భాషాభివృద్ధికి తొలి ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించడం ఆయన విశిష్ట సేవల్లో నిలిచిపోయాయని అన్నారు. 1977 దివిసీమ ఉప్పెన అనంతరం బాధితులకు పునరావాసం కల్పించి ఆ ప్రాంతాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అధికార భాషా సంఘానికి మండలి వెంకటకృష్ణారావు పేరును పెట్టడం, అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ పంటల బీమా ను సద్వినియోగం చేసుకోవాలి... ఏ డి ఏ రమాదేవి..



**కృత్తివెన్ను,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** మలపరాజుగూడెం పెదతుమ్మిడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన గురించి వివరించారు. పంటల భీమా పథకం ఖరీఫ్–2026 ను ఆంధ్ర ప్రదేశ్ మరియు భారత ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయి అని తెలిపారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కరువు, తుఫాన్ లు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం,వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి భీమా పరిహారం చెల్లించుట,ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ పథకంలో చేరటానికి అర్హులని తెలియజేశారు. వరి పంటకు గ్రామం యూనిట్ గా ప్రతి ఎకరానికీ రైతు ప్రీమియం వాటా రూ. 830 /– కట్టి మీసేవా కేంద్రాలలో లేదా పంట రుణం తీసుకున్నట్లు అయితే సంబంధిత బ్యాంకులో ప్రీమియం ఆగస్టు 15 వ తేదీ లోపు చెల్లించి ఈ పథకం కింద అర్హత పొందాలని తెలియజేశారు. ఖరీఫ్–2026 కు సంబంధించి ఈ–పంట నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందని రైతులందరూ తప్పనిసరిగా ఈ– పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకములలో అర్హత వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. రమాదేవి , మండల వ్యవసాయ అధికారి నూరున్నీసా గ్రామ రైతులు,వ్యవసాయ సహాయకురాలు మౌనిక, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

## ఎక్కడా ఏకగ్రీవం కాకుండా పోటీలో ఉందాం - కొడాలి నాని

● పి.కే. విజయానికి కారణం వాళ్లే.. రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేని చంద్రబాబు..

● స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ.. జగన్ చేసిన మంచిని ప్రతి ఇంటికి తీసుకువెళదాం..



**గుడివాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ హామీ.. సూపర్ సున్నా అయ్యిందని మాజీ మంత్రి కొడాలి నాని విమర్శించారు. మాజీ మంత్రి కొడాలి నాని ఆధ్వర్యంలో డీఎస్సీ అక్రమాలపై టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. సాగునీరు, రైతాంగం సమస్యలు, వైఎస్సార్ సీపీ పై అక్రమ కేసులు తదితర అంశాలపై కొడాలి నాని స్పందించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ డీఎస్సీలో 3% స్పోర్ట్స్ కోటాలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని అర్హత సర్టిఫికెట్లు లేకపోయినా చివరికి పరీక్ష రాయని వారికి కూడా ఉద్యోగాలు ఇచ్చారని కొడాలి నాని అన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్ జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతామని తెలిపారు. బీహార్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడి సీటులోనూ పార్టీ ఓడిపోయిన వైనాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలోనూ ప్రజల తీర్పు అదే విధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ క్రెడిట్ మరియు సీఎం చంద్రబాబు నాయుడు పాత్రపై మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎలాంటి నిధులు కేటాయించని చంద్రబాబు, ఇప్పుడు కోట్లు ఖర్చు పెట్టి పిల్లలతో డ్యాన్సులు చేయించి, జనాలను సమీకరించి గొప్పలు చెప్పుకుంటున్నారని కొడాలి నాని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని టిడ్కో లబ్ధిదారులకు హామీ ఇచ్చి మోసగించారని దుయ్యబట్టారు. "చంద్రబాబు ఇవ్వకపోతే నా జేబులోంచి ఇస్తాను" అంటూ సొల్లు కబుర్లు చెప్పారని, రెండేళ్లు గడుస్తున్నా ఆ హామీ ఎందుకు నెరవేర్చలేదని ఎన్నికల సమయంలో నోటికి వచ్చినట్లు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ తీరును గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సాగునీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని, ఈ సమస్యపై నిలదీస్తే "పైనుంచి చెప్పాలి" అంటూ అధికారులు కుంటి సాకులు చెబుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే విరూపాక్షిపై పెట్టిన కేసు పూర్తిగా అక్రమమని, ప్రత్యర్థులే కావాలని దుర్మార్గపు చర్యలకు పాల్పడి తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులందరూ ధైర్యంగా ముందుకు రావాలని, ప్రతి వార్డులోనూ వైసీపీ అభ్యర్థులు పోటీలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎవరూ వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా 4 నెలలు వెళ్లి వద్దామంటూ కార్యకర్తల్లో ధైర్యం నింపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ సర్కార్ల వైఫల్యాలు, మోసాలను ప్రజలకు వివరిస్తామని, అదేవిధంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిని ఇంటింటికి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మె–రుగుమాల కాళీ, మట్టా జాన్‌విక్టర్, అడబాల అప్పారావు, కందుల నాగరాజు, పేయ్యల ఆదాము, చిన్ని సత్య దుర్గాప్రసాద్, అడపా పండు, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరు శేఖర్, అల్లం రామ్మోహన్, రమణ కుమార్ అగస్త్య కృష్ణమోహన్ ఎంపీపీ గద్దె పుష్పరాణి, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**తిరువూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** న్యాయవాదుల ఫెడరేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. హై కోర్ట్ న్యాయవాది శ్రీ శివ కృష్ణ గారిమీద హిందూపూర్ సి ఐ అనుచత ప్రవర్తన అక్రమ దౌర్జనమునకు నిరసన గా మరియు న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని నాయవాదులకు రక్షణ కల్పించాలని నాయవాదులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్దన్ రావు, ప్రధాన కార్యదర్శి గోగిరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు , చింతల వెంకటరెడ్డి, మర్సకట్ల కుమార్ ,వాకధాని లక్ష్మీనారాయణ,మాకరాజు రామ్మోహన్ మునగాల అప్పా రావు రాజు,అంకిరెడ్డి అంజన రెడ్డి, కొత్తపల్లి ఆనంద స్వరూప్, కోట జమలయ్య, చింతా బత్తిన రాజేంద్ర బాబు, షేక్ గౌస్, ఎస్ కే సుభాని, రావూరి నాగరాజు, కనపర్తి రాంబాబు, కారుమంచి సునీల్, భూక్య రామారావు ,బంద్రపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు .

## స్పెషల్ రైస్ అమ్మకాల కౌంటర్ ను ప్రారంభించిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రేల సాయి రాఘవ రైస్ మిల్ నందు ప్రభుత్వపరంగా సరసమైన ధరలకు బియ్యం అమ్మకాలను అందించేందుకు కౌంటర్ ను తిరువూరు శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రభుత్వశీ నిర్ణయించిన ధరలు సోనామసూరి స్టీమ్ రైస్ 52 రూపాయలు, బీపీటీ రైస్ 50 రూపాయలు ధరలతో విక్రయించేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన మొదటి...6 నెలలు తల్లిపాలు శ్రేయస్కరం

### –యూపీహెచ్ సీ వైద్యాధికారిణి భవ్య సుధ



**తిరువూరు, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** బిడ్డ పుట్టిన మొదటి 6 నెలలు తల్లిపాలు శ్రేయస్కరమని యూ పీ హెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయి భవ్య సుధ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భం గా తిరువూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం తల్లిపాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని ఇవి శిశువు రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు తల్లి, బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రాముఖ్యతను వివరించడంతో పాటు పాలిచ్చే తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కె. రవి, హెల్త్ విజిటర్ శ్యామల, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కోదండ రామాంజనేయ స్వామికి వెండి ఏక హారతి అందజేత



**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక బస్టాండ్ సెంటర్ లో శ్రీ కోదండ రామాంజనేయ స్వామి వారి ఆలయంలో కి ఆంజనేయ జ్యుయలరీ యజమానులు గోళ్ళ వెంకట గురునాధరావు, ఆయన కుమారుడు జగదీష్ లు 75 వేల రూపాయలు విలువ చేసే వెండి ఏక హారతి వస్తువును కానుకగా అర్చక స్వామికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రంగా దిలీప్, కే శ్రీ రాంబాబు, విజయలక్ష్మి జ్యుయలరీ అధినేత కుక్కడపు శ్రీనివాస్, గోళ్ళ కోటేశ్వరరావు, సంతూర్ బాలు, విశ్రాంత పోస్టల్ ఉద్యోగి బలుసు పాటి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర వేలాది రూపాయల కిట్లు ఎక్కడ?



**విస్సన్నపేట,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్ల కొనుగోలు లో అక్రమాలు జరిగాయని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం నివేదిక సమర్పించడం సర్వత్రా తెలిసిందే. నాడు వైసీపీ ప్రభుత్వంలో 38.55 కోట్లతో సరఫరా చేసిన క్రికెట్ బ్యాట్లు, షటిల్ రాకెట్లు బంతులు, టీ షర్టు తదితరాలలో విస్సన్నపేట మండలానికి రావలసిన ఆట వస్తువులు ఆనాడు క్రీడాకారులకు ఇచ్చి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలు పూర్తయ్యాక వాటిని ఎవరికి ఎప్పుడు ఎక్కడ అందజేసింది సమాచారం లేకపోవడంతో ప్రతి మండలంలో వేలాది రూపాయల కిట్లు మాయమయ్యాయని పుకార్లు షికారులు చేస్తున్నాయి.

# ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన..

● జిల్లా సమీక్షా సమావేశానికి హాజరు.. ● ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు





**ఏలూరు,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు, ఏలూరు జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా సమీక్షా సమావేశం నిమిత్తం మంగళవారం ఏలూరుకు విచ్చేశారు.. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఆయనకు ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు.. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి అధికారులతో చర్చించారు.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.. స్వాగతం పలికిన వారిలో జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె.వెత్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ , ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు , దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , రాష్ట్ర వడ్డీల కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న), జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు, మరియు పలువురు ఉన్నతాధికారులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు ఉన్నారు..

# పిల్లల హెల్త్ రిపోర్టులను సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ కృష్ణలంక,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** ప్రభుత పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి హెల్త్ రిపోర్టును స్ధిదం చేయాలని ముఖ్యజమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.తూర్పు నియోజకవర్గ పరిధి లోని 9వ డివిజన్ పటమట లంక లోని కొమ్మా సీతా రామయ్య స్కూల్ ఆవం-ణలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు మంగళవారం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జిల్లా కలెక్టర్ లక్ష్మిశ పాల్గొని ఈ పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ దంత సంరక్షణపై విద్యార్థి స్థాయి నుంచే అవగాహన ఏర్పరుచుకోవాలని చెప్పారు. శరీరంలోని అన్ని అవయవాలు ప్రధానమైనవేనని అయితే మనం నిత్యం ఆహారాన్ని తీసుకునేందుకు పళ్ళు చాలా అవసరమని చెప్పారు. పంటి నెప్పి ప్రారంభంలో అంత తీవ్రంగా ఉండకపోవడం వల్ల సమస్య చాలా పెద్దదిగా మారిన తర్వాతే దంత వైద్యులను సంప్రదిస్తున్నారని చెప్పారు. అలా కాకుండా ప్రతి ఆరు నెలలకు ఒక సారి దంత వైద్యుడిని సంప్రదించడం ద్వారా దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని చెప్పారు. పిల్లలకు దంత సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గతంలో వేప పుల్లలతో పళ్ళు తోముకునే వారమన్నారు. వేప పుల్ల పళ్ళకు మందుగా పనిచేసేందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి బ్రష్‌ను మార్చాలన్నారు. పిల్లలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఒక రిపోర్ట్ సిద్ధం చేయాలని ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు




నాయుడు అధికారులను ఆదేశించారని చెప్పారు. డాక్టర్ శ్రీధర్ ఎప్పటి నుంచే దంత వైద్యులుగా ఉంటూ ఎంతో మందికి ఉచితంగా దంత వైద్య సేవలను అందించారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.జిల్లా కలెక్టర్ లక్ష్మిశ మాట్లాడుతూ పీ--4 కార్యక్రమంలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీమయని అన్నారు. పిల్లలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి నివేదిక రూపొందించడం ద్వారా వారికి భవిష్యత్తులో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, క్రాంతిశ్రీ, పొతంశెట్టి నాగేశ్వరరావు, నర్రా కిషోర్, యలమంచిలి దేవేంద్ర, అన్నాబత్తుల శ్రీదేవి, డీఈవో చంద్రకళ, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, దంత వైద్యులు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు

## -దివిసీమ మహానుభావుడికి ఘన నివాళులు



**విజయవాడ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** సమాజ సేవకు, ప్రజా సంక్షేమానికి, విద్యా, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు, దివిసీమ మహానుభావుడు మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డి (అడ్మినిస్ట్రేషన్), ఎస్.టి.పి. రాఘవ కుమార్ (ఆపరేషన్స్) హాజరై మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం హెచ్.ఆర్.డి. విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ముందుగా సంస్థ డిప్యూటీ సి.పి.ఎం.(హెచ్.ఆర్.డి.) పాణి చక్ర తేజ మాట్లాడుతూ శ్రీ కృష్ణారావు గొప్పతనాన్ని, ఆయన సమాజానికి చేసిన సేవలను క్లుప్తంగా వివరించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. దివిసీమ ప్రాంత అభివృద్ధికి, విద్యా విస్తరణకు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధికి చేసిన కృషి ఫలితంగా ప్రపంచంలోని మొత్తం 195 దేశాలలో తెలుగు వాళ్ళున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎస్.టి.పి. రాఘవ కుమార్ మాట్లాడుతూ ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి అంకితభావంతో కృషి చేసిన గొప్ప వ్యక్తని అన్నారు. 1977లో సంభవించిన దివిసీమ ఉప్పెన అనంతరం బాధిత ప్రజలకు అండగా నిలిచి పునరావాస కార్యక్రమాల్లో శ్రీ మండలి వెంకట కృష్ణారావు గారు చూపిన నాయకత్వం, మానవతా దృక్పథం చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య, సాహిత్యం, తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలిచాయని కొనియాడారు. మానవ సేవయే మాధవ సేవ అని భావించి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన ఆయన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాంటి మహనీయులను స్మరించుకోవడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేసిన గొప్ప ప్రజానాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని, ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకత, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ మేనేజర్ (ఫైనాన్స్) రమణా రావు, పర్సనల్ ఆఫీసర్లు, విజిలెన్స్ & సెక్యూరిటీ సిబ్బంది పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ శ్రీ అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న సినీ నటుడు వరుణ్ తేజ్





**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 4 (వార్తాప్రభ) :** తెలుగు సినీ నటుడు వరుణ్ తేజ్ మంగళవారం హనుమాన్ జంక్షన్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, ఆలయ నిర్వాహకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వరుణ్ తేజ్ స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందించి, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. వరుణ్ తేజ్ ఆలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆయనతో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు సందడి నెలకొంది. దర్శనం అనంతరం వరుణ్ తేజ్ అక్కడి నుంచి తన తదుపరి కార్యక్రమానికి బయలుదేరారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి - కొప్పినీడి సూర్యప్రకాష్



**కృత్తివెన్ను,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ కళాశాల ప్రాంగణంలో శ్రీ విజ్ఞాన వేదిక వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మారకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించబడింది ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 క్యాబినెట్ సెక్రటరీ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) స్టేట్ కౌన్సిలర్ కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి సిగరెట్ గుట్కా వంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా యువత అంతా క్రీడల పై దృష్టి పరీక్షించి మాదకద్రవ్యరహిత భారత దేశంగా మార్చాలని కోరారు ఈ ర్యాలీలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 గవర్నర్ వడుపు గోపి శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి గ్రంధి ప్రసాద్ బీమాల శ్రీరామ్ మూర్తి బోండా శ్రీరామ్ పావిరాల రామ్మోహన్ రావు పల్లికొండ పీటర్ కానూరు ప్రసాద్ రాజు శ్రీధర్ రాజు వ నరసింహారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిలింగ్ లో జి.ఓ. 102 ను వెంటనే రద్దు చేయాలి

● లేకపోతే మీ కూటమి పాలనను బీసీ ఎస్సీ, ఎస్టీలు లు రద్దు చేస్తారు

● ముఖ్యమంత్రి కి డా.పోతుల నాగరాజు హెచ్చరిక!



**అనంత పురం,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** రాష్ట్రములో మెడికల్ అడ్మిషన్స్ జి.ఓ. నెం. 151 ప్రకారం జరగాలని, కూటమి ప్రభుత్వం తీసుకొని వచ్చిన 102 జి.ఓ. ను రద్దు చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.కేవలం ఎన్నికల లో లబ్ది కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ ల జపం చేస్తూ, మెడికల్ సీట్ల లోను, ఐ.ఐ.టి., ఐ. ఐ.ఎం.సీట్ల లోను, గ్రూప్ 1,2, లాంటి ఉద్యోగ నియామాకాల లోను అన్యాయం చేస్తూ మీరు ఈ వర్గాల ప్రజలను, చదువుకున్న వారిని అణచి వేస్తున్నారన్నారు. ఇలాంటి కుట్రలు మానుకోక పోతే మిమ్మల్ని శ్వాసతంగా రాజకీయాల నుంచి రద్దు చేసే బాధ్యత కూడా ఈ వర్గాల ఓటర్లు తీసుకొంటారని హెచ్చరిక చేస్తూ, జీవో నెంబర్ 102 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జీవో నెంబర్ 151 కి జీవో నెంబర్ 102 కి ఉన్న తేడా ను జరిగే నష్టాన్ని కూడ మీడియా ద్వారా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులుకు వివరించారు.

**జి.ఓ.102 మరియు జి.ఓ. 151 మధ్య సాంకేతిక తేడాలు**

ఈ వివాదాన్ని అర్థం చేసుకోవాలంటే, మెడికల్ అడ్మిషన్లలో "సీట్ బ్లాకింగ్" మరియు "సీట్ స్లైడింగ్" అనే విధానాలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు..

**జి.ఓ. 151 (ప్రాథమిక విధానం)**

డిసెంబర్ 2020లో హైకోర్టు ఆదేశాలు మరియు నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా జి.ఓ. 151 జారీ చేయబడింది. ఇందులో "ఆల్ ఆప్షన్" విధానాన్ని అమలు చేశారు. దీని ఉద్దేశ్యం అడ్మిషన్లలో పారదర్శకతను పెంచడం మరియు రిజర్వేషన్ విధానాన్ని రక్షించడమన్నారు. ఈ విధానం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ వంటి రిజర్వేషన్ వర్గాలకు చెందిన విద్యార్థి నీట్ లో మంచి ర్యాంక్ సాధిస్తే, అతనికి/ఆమెకు ఓపెన్ కేటగిరీ (ఓ.సి.) సీటు మెరిట్ ఆధారంగా కేటాయించవచ్చు. దీంతో ఆ విద్యార్థి రిజర్వేషన్ సీటు ఖాళీగా ఉండి, అదే వర్గానికి చెందిన మరో విద్యార్థికి అవకాశం లభిస్తుంది. లిలి జి.ఓ. 102 (మార్పు చేసిన విధానం)30 జూలై 2026న జి.ఓ.. 102 జారీ చేయబడింది.ఇది మెడికల్ అడ్మిషన్ నిబంధనల్లో మార్పులు చేసింది. విమర్శకుల అభిప్రాయం ప్రకారం, ఈ కొత్త విధానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఎంత మంచి నీట్ ర్యాంక్ సాధించినా, వారికి ముందుగా వారి రిజర్వేషన్ కోటాలోని సీట్లనే కేటాయిస్తారు. అంటే, వారు ఓ.సి. సీటుకు వెళ్లకుండా, తమ రిజర్వేషన్ సీటునే వినియోగించాల్సి వస్తుంది.దీంతో రిజర్వేషన్ వర్గాలకు మొత్తం లభించే సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై ప్రజా చర్చ మరియు భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నాయి.

**సరళమైన ఉదాహరణ..** ఒక బి. సి.విద్యార్థి నీట్ లో రాష్ట్రంలో 50వ ర్యాంక్ సాధించాడని అనుకుందాం. జీవో 151 ప్రకారం అతనికి ఓ. సి. సీటు వస్తుంది. అతని బి.సి. సీటు మరో బి.సి. విద్యార్థికి దక్కుతుంది. జి.ఓ.102 ప్రకారం: అతనికి బి.సి. సీటునే కేటాయిస్తారు. ఓ. సి.సీటు మరో ఓ.సి. అభ్యర్థికి వెళ్లే అవకాశం ఉంటుంది.ఇదే జి.ఓ.. 151 మరియు జి.ఓ.. 102 మధ్య ప్రధాన సాంకేతిక తేడాగా వివరించబడుతోంది. ఇలాంటి కుట్రలు కూటమి పాలకులు చేస్తున్నారు. ఇది ఏ మాత్రం రిజర్వేషన్ వర్గాల మంచిది కాదు.

# తల్లీబిడ్డల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ ● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** మహిళలు, తల్లులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణంలోని బాబు జగజీవన్ రామ్ భవన్‌లో మంగళవారం యునైటెడ్ ఎన్జీవోఎస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆర్యజనని" గర్భిణీ స్త్రీలకు శిక్షణా శిబిరం మరియు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులతో, కూటమి నేతలతో కలిసి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాధాన్యత, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.ఆరోగ్యవంతమైన తల్లులే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడంతో పాటు వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం అభినందనీయమని, మహిళా సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలిపారు.గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు వారి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, యునైటెడ్ ఎన్జీవోఎస్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రమణయ్యపేట పంచాయతీ కార్యదర్శి, గుమస్తాపై చర్యలు కోరుతూ ఫిర్యాదు





**కాకినాడ రూరల్,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** స్థానిక రమణయ్యపేట పంచాయతీ పరిదిలో అనుమతి లేని కట్టడాలతో పాటు, వ్యాపార సముదాయల స్థానే గృహ సముదాయాలుగా పన్ను వేసిన పంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపిటిసి పితాని రాము జిల్లా కలెక్టర్‌కు ప్రజా పరిష్కార వేదికలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే అతి పెద్ద పంచాయతీలలో ఒకటైన రమణయ్యపేట పంచాయితీలో అనేక అక్రమాలు జరిగినా పంచాయితీ కార్యదర్శితో పాటు గుమస్తా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మండల అభివృద్ధి కార్యాలయం పక్కన బహుళ అంతస్తు భవనం నిర్మించి వ్యాపారాలు చేస్తుంటే ఆ భవంతికి గృహ సముదాయానికి సంబందించిన పన్ను వేశారన్నారు. అంతే కాకుండా రమణయ్యపేట మార్కెట్ పరిదిలో ఎటువంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా భవనం నిర్మించినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఏపిఎస్పీ క్వార్టర్స్ ప్రధాన రహదారిపై బార్‌షాపుతో పాటు అనుమతులు లేకుండా అనేక నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. దీనిపై కార్యదర్శికి, గుమస్తాకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. దీనివల్ల పంచాయతీ ఆదాయానికి లక్షలాది రూపాయల నష్టం వస్తుందన్నారు. ఇప్పటికైనా పంచాయతీలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి పంచాయతీ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి.. సంక్షేమమే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రతీక

● గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ

● కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గత పాలకుల వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక పట్టణం 17వ వార్డులో కూటమి నేతలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు.

# నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విక్కుర్తి..



**అవనిగడ్డ,ఆగష్టు 4 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావుకు అవనిగడ్డ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ప్రజలకు మరింత చేరువ కావడం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై నారా లోకేష్ పలు కీలక సూచనలు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై కూడా ఇరువురు చర్చించినట్లు సమాచారం. అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని విక్కుర్తి శ్రీనివాసరావు ఈ సందర్భంగా నారా లోకేష్‌కు తెలిపారు.అవనిగడ్డ ఇన్చార్జి గా అవకాశం కల్పించిన లోకేష్‌కు విక్కుర్తి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188